
ఏక్‌బార్ దేకో.. చిట్టంపల్లి నయాగరా.. 3 లో



ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



వికారాబాద్

సోమవారం 21 ఆగస్టు 2017 | 16



జనానికి చేరని జనరిక్

పేదలకు అందని నాణ్యమైన మందులు

దుకాణాల ఏర్పాటుకు వ్యాపారుల అడ్డుకట్ట

నిర్వహణపై నీలినీడలు

జిల్లాలో రెండు దుకాణాల ఏర్పాటుకు ప్రతిపాదనలు

తాండూరు ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్!

పేద, మధ్య తరగతి ప్రజలకు ఉత్పత్తి ధరలకే మందులను అందించేందుకు జనరిక్ ఔషధ దుకాణాలను ఏర్పాటు చేయాని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. అందుకనుగుణంగా పట్టణాలు, మండల కేంద్రాల్లో, ప్రభుత్వ ఆసుపత్రుల ఆవరణల్లో దుకాణాల ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జీవనధార, కేంద్ర ప్రభుత్వం జనఔషధి పేరుతో జనరిక్ మందుల దుకాణాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. వీటిని జిల్లా కేంద్రాలతో పాటు డివిజన్, మండల కేంద్రాల్లో విస్తృతంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించి 3 ఏళ్లు గడుస్తున్నా ఇంకా ప్రతిపాదనలకే పరిమితమయ్యాయి. అధిక ధరలకు ఔషధాలను విక్రయిస్తూ పేద ప్రజలను దోపిడీ నుంచి కాపాడాలనే ఉద్దేశంతో తీసుకున్న ప్రభుత్వ సంకల్పానికి ప్రైవేట్ వ్యాపారులు మోకాలడ్డుతున్నారు.

2 లో



బస్‌టాప్‌పై విద్యార్థుల ప్రయాణం

సదువూ.. సర్కసే.!

విద్యాలయాలకు వెళ్లాలంటే ఫీట్లు చేయాల్సిందే..

పరిగి డివిజన్‌లో ఇలాంటివి నిత్యకృత్యాలే..

పరిష్కారం చూపని ఆర్టీసీ అధికారులు

పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుకోవాలంటే చేతిలో ఒక పుస్తకం పట్టుకోవడం ఒక్కటే చాలదు. కంప చెట్లు అడ్డొచ్చినా, చలి, వాన, ఎండాకాలంలోనైనా బస్సు టాప్‌పై ప్రయాణం చేసే దమ్ముండాలి. బస్సును పట్టుకొని వేలాడుతూ వెళ్లగలిగే సాహసవంతులై ఉండాలి. ఎందుకంటే ఇక్కడి బస్సుల్లో ప్రయాణించడమంటే మాటలు కాదు. సర్కస్‌ను తలపించే దృశ్యాలు పరిగి ప్రాంతంలో నిత్యకృత్యాలుగా మారాయి. వివరాలు 2లో..

నేడు సూర్యగ్రహణం | 8 లో



తెలంగాణ జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న కరణం ప్రహ్లాదరావు

లగోరి చాంపియన్ తెలంగాణ

16


బాలుర, బాలికల విభాగంలో తెలంగాణ, తమిళనాడు జట్లు..

లగోరి క్రీడలపై గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించాలి

క్రీడల ముగింపులో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కరణం ప్రహ్లాదరావు

జీవనపయనంలో ఎన్నిబాధలు పడ్డారో.. కుటుంబ పోషణకు ఎన్నికష్టాలు ఎదుర్కొన్నారో.. కన్నబిడ్డల బాగు కోసం ఎన్నెన్ని ఎదురు దెబ్బలు తిన్నారో.. నిద్రలేని రాత్రులెన్ని గడిపారో.. పిల్లల చదువులు, ఎదుగుదలకు ఎన్నివ్యయ ప్రయాసలకు ఓర్చుకున్నారో.. కనీపెంచీ, ప్రేమను పంచి, విద్యాబుద్ధులు నేర్పించి, రెక్కలొచ్చే దాకా సాకి, బిడ్డల హృదయం తల్లడిల్లితే తల్లి గుండె ఎంతగా విలపించిందో.. తండ్రి మనసు ఎంతగా రోదించిందో.. సంతానాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్న వారు తీరా వయసు మీదపడ్డాక నిరాదరణకు గురవుతున్నారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రులను ఆదుకోవాల్సిన తనయులు వారిని భారంగా భావిస్తున్నారు. సొంతింట్లోనే వారిని పరాయివారుగా చూస్తున్నారు. నేడు జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం

9



సొంతింట్లోనూ పరాయే!

చరమాంకపు జీవనగీతంలో చీదరింపులు | పిల్లల ఆదరణకు నోచక తల్లడిల్లుతున్న తల్లిదండ్రులు | చట్టాలెన్ని ఉన్నా మానవత్వమే మార్గం.. | నేడు జాతీయ వృద్ధుల దినోత్సవం

'సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలి'



మాట్లాడుతున్న బీజేపి రాష్ట్ర కార్యదర్శి శేరి నర్సింగ్‌రావు

అనంతగిరి: చింత చోడో ముంత మారో అన్నట్లుగా రాష్ట్ర ముఖ్యమంత్రి తీరు ఉందని బీజేపి రాష్ట్ర కార్యధర్శి శేరి నర్సింగ్‌రావు అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అతిథి గృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన ఫాం హౌజ్ నుంచి ఇష్టా రాజ్యంగా కొనసాగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సెప్టెంబర్ 17ను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిచాలని లొల్లి చేసిన కేసిఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక విమోచన దినం విషయంలో నోరు మెదపడం లేదన్నారు. పక్క రాష్ట్రాలైన కర్ణాటక, మహరాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహిస్తుంటే తెలంగాణ ముఖ్యమంత్రి మాత్రం విస్మరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా కార్యధర్శి అమరెందర్‌రెడ్డి , జిల్లా పార్టీ కార్యాలయ ఇంచార్జీ రాములు పాల్గొన్నారు.

'విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే'



మాట్లాడుతున్న ఎంపీపీ

వికారాబాద్ రూరల్ : విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని ఎంపీపీ భాగ్యలక్ష్మి ఎల్లారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని క్లబ్‌లో హాల్‌లో పీఆర్‌టీయూ జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం పీఆర్‌టీయూ వికారాబాద్ మండల కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కె.వి.చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా నర్సిములు, అసోసియేషన్ అధ్యక్షులుగా బాల్యనాయక్, ఆసిఫ్, ఉపాధ్యక్షుడిగా సంపత్‌కుమార్, మహిళ అధ్యక్షురాలిగా సువర్ణ, కార్యదర్శిగా అపర్ణలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ముత్తార్ షరీఫ్, ఎంపీడీవో సత్తయ్య, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు హెచ్.శివకుమార్, ప్రధాన కార్యదర్శి కె.కృష్ణారెడ్డి, పి.నారాయణరెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు దత్తాత్రేయరావు, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

'గ్రామ పంచాయతీ చెరువులకు చేప పిల్లల పంపిణీ'



అనంతగిరి : జిల్లాలోని 600 గ్రామ పంచాయతీ చెరువుల్లో చేపలను పెంచేందుకు చేప పిల్లలను సరఫరా చేస్తున్నామని వికారాబాద్ జిల్లా మత్స్య సహకార శాఖ అధికారి రజిని అన్నారు. ఇందుకోసం గ్రామ పంచాయతి సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు చెరువుల యొక్క వివరాలను జిల్లా మత్స్య శాఖ కార్యాలయంలో అందజేయాలని చెప్పారు. ఈ పథకం ఈ సంవత్సరం నుంచి ప్రారంభం కానుందన్నారు. ఇందుకోసం చేప పిల్లల తయారీకి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ చేపపిల్లలను జిల్లాలోని మోమిన్‌పేట నందివాగు ప్రాజెక్టు వద్ద అందజేస్తున్నామన్నారు. జిల్లాలో రెండు చేపల మార్కెట్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని పేర్కొన్నారు. జిల్లాలో 93 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు 92 చెరువుల్లో చేపలను పెంచేందుకు గత సంవత్సరం 25లక్షల చేపపిల్లలను అందజేసిందన్నారు. ఈ పథకం ద్వారా జిల్లాలో 4,382 మంది మత్స్య కార్మికులు లబ్ధిపొందారాన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలన్న ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని చెప్పారు.

26న సేంద్రియ వ్యవసాయ రీసెర్చ్ సెంటర్‌ను సందర్శించనున్న కేంద్రమంత్రులు

తాండూరు రూరల్: ఈనెల 26న తాండూరు మండల పరిధిలోని జీనుగుర్తి గ్రామ శివారులో ఏకలవ్య ఫౌండేషన్‌లో సేంద్రీయ వ్యవసాయ రీసెర్చ్ సెంటర్, శిక్షణ కేంద్రాన్ని కేంద్ర పెట్రోలియం, ఇంధన శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ సందర్శించనున్నారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి, నిజామాబాద్ ఎంపీ కవిత, ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధి బి.బుగ్గయ్య, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పాల్గొనున్నట్లు ఏకలవ్య ఫౌండేషన్ చైర్మన్ టి.వేణుగోపాల్‌రెడ్డి, కార్యదర్శి టి.వినోద్‌రావులు తెలిపారు. 26న ఉదయం 10 గంటలకు సేంద్రీయ వ్యవసాయ రీసెర్చ్, శిక్షణ కేంద్రం భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో వీరు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు.

జనానికి చేరని జనరిక్

● దుకాణాల ఏర్పాటుకు వ్యాపారుల అడ్డుకట్ట
● జిల్లాలో రెండు దుకాణాల ఏర్పాటుకు ప్రతిపాదనలు

కొడంగల్: పేద, మధ్య తరగతి ప్రజలకు ఉత్పత్తి ధరలకే మందులను అందించేందుకు జనరిక్ ఔషధ దుకాణాలను ఏర్పాటు చేయాని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. అందుకనుగుణంగా పట్టణాలు, మండల కేంద్రాల్లో, ప్రభుత్వ ఆసుపత్రుల ఆవరణల్లో దుకాణాల ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. నాణ్యమైన ఔషధాలను ఉత్పత్తి ధరలకు విక్రయించాలనే ఉద్ధేశంతో రాష్ట్ర ప్రభుత్వం జీవనధార, కేంద్ర ప్రభుత్వం జన ఔషధి పేరుతో జనరిక్ మందుల దుకాణాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది,. వీటిని జిల్లా కేంద్రాలతో పాటు డివిజన్, మండల కేంద్రాల్లో విస్తృతంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించి 3 ఏళ్ల గడుస్తున్నా ప్రతిపాదనలకే పరిమితమయ్యాయి.

● ఉత్పత్తి ధరలకే ఔషధాలు...

సాధారణంగా బయట మార్కెట్‌లో డయాబెటిస్ వ్యాధిగ్రస్తులు ఉపయోగించే ఔషధం గరిష్ట చిల్లర ధర రూ.135 ఉంది. జనరిక్ మందుల దుకాణంలో ఇదే మందు కేవలం రూ.45కే లభిస్తుంది. ఇలా ఏ మాత్రలు కొనుగోలు చేసినా 20 నుంచి 70 శాతం తక్కువ ధరకే లభ్యమవుతాయి. ఈ విషయాన్ని ఎవరూ గ్రహించడం లేదు. అవగాహాన లోపంతో ప్రజలు బయటి ఔషధ దుకాణాలను ఆశ్రయిస్తున్నారు. దీంతో ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా బిల్లులు తడిసి మోపెడవుతున్నాయి.

● సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు...

ఆరోగ్యం కంటే డబ్బు ముఖ్యం కాదన్న వినియోగదారుల బలహీనతలను ఆసరాగా చేసుకొని బహుళ జాతి కంపెనీలు భారీ ఎత్తున సొమ్ము చేసుకుంటున్నాయి. జన ఔషధానికి ప్రతిరూపం జనరిక్ ప్రస్తుతం చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా బహిరంగ విపణిలో రూ.వేలల్లో ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. బ్రాండెడ్, జనరిక్ ఔషధాల గుణం, పని విధానం నాణ్యతలో ఎలాంటి తేడా ఉండదు. బహిరంగ విపణిలో విక్రయించే ఔషధాలను కొనుగోలు చేస్తే జనం గుండెల్లో గుబులు పుట్టాల్సిందే.

● ఎమ్మార్పీ ధరలకు విక్రయాలేవి...

జిల్లా కేంద్రంతో పాటు డివిజన్ మండల కేంద్రాల్లో ఔషధాల అమ్మకాలు ఎక్కువగా ఉన్నాయి. ఇతర జిల్లాల్లో ఆసుపత్రులతో సంబంధం లేకుండా ఏర్పాటు చేసిన పెద్ద ఔషధ దుకాణాల్లో 15 నుంచి 20 శాతం మందుల బిల్లుపై రాయితీ ఇస్తున్నారు. కానీ జిల్లాలోని ఆసుపత్రుల దుకాణాల్లో వైద్యులు, మందుల దుకాణాల యజమానులు చెప్పిందే వేదంగా నడుస్తుంది. ఎమ్మార్పీ ధరలకు విక్రయాలు అంతంత మాత్రంగానే సాగుతున్నాయి. జిల్లాలో చిన్న, పెద్ద కలిసి 250 వరకు ప్రైవేట్ ఔషధ దుకాణాలున్నాయి దీంతో పాటు 55 ఫార్మా డిస్ట్రిబ్యూటరీ దుకాణాలు ఉన్నాయి. రోజుకు రూ.3 కోట్ల నుంచి రూ.4 కోట్లకు పైగా ఔషధాలు అమ్ముడవుతాయని తెలుస్తుంది.

● బయటి దుకాణాల్లో నిలువు దోపిడీ...

బ్రాండెడ్ మందుల పేరుతో ఆకర్షణీయమైన ప్యాకింగ్, ప్రకటనలతో జనాన్ని మభ్యపెడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. రెండు, మూడు రకాల మందులను ఒకే మాత్రంగా తయారు చేసి కుటుంబ ఆర్థిక పరిస్తితిని చిన్నాభిన్నం చేస్తున్నారు. వైద్యులు విధిగా జనరిక్ పేర్లతోనే మందులను రాయాలని భారతీయ విద్యా మండలి ఆదేశాలు జారీ చేసింది. దీన్ని ఎక్కడా కూడ అమలు చేయడం లేదు. ఫలితంగా రోగులపై తీవ్ర ఆర్థిక భారం పడుతుంది. జ్వరం, దగ్గు, జలుబు లాంటి అతి సాధారణ రుగ్మతలకు సైతం బయటి ఔషధ దుకానాలకు వెళితే రూ.250 నుంచి రూ.300 వరకు చెల్లించాల్సిన పరిస్థితి ఉంది. రోగం త్వరగా నయం కావాలనే ఉద్దేశంతో ప్రజలు కూడ తప్పని పరిస్థితుల్లో బయటి ఔషధ దుకాణాలనే ఆశ్రయిస్తున్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని దుకాణాల యజమానులు ప్రజలను నిలువు దోపిడికి గురి చేస్తున్నారు. తక్కువ ధరలకు ఔషధాలను తీసుకొని ప్రజలకు మాత్రం రెట్టింపు ధరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

జనరిక్ దుకాణాలను ఏర్పాటు చేయాలి..



ప్రభుత్వాసుపత్రుల ఆవరణలతో పాటు ప్రైవేట్ ఆసుపత్రుల సమీపంలో సైతం జనరిక్ మందుల దుకాణాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. ఇప్పటి వరకు ఎక్కడ కూడ మందుల దుకాణాలను ఏర్పాటు చేయకపోవడం విడ్డూరంగా ఉంది. ప్రస్తుతం ప్రైవేట్ ఔషధ దుకాణాల్లో మందుల ధరలు అధికంగా ఉండటంతో సామాన్య ప్రజలు కొనుగోలు చేసే పరిస్థితి లేదు.

సంజీవ్‌రెడ్డి, పెద్దనందిగామ

జిల్లాలో రెండు దుకాణాలకు ప్రతిపాదనలు..



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలకు ఔషధ ధరలు అందుబాటులో ఉండే విధంగా జనరిక్ మందుల దుకాణాలను ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా జిల్లా పరిధిలోని తాండూర్ ఏరియా ఆసుపత్రి, పరిగిలో మందుల దుకాణాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాం. అందులో తాండూర్ ఆసుపత్రి ఆవరణలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుకు మంజూరైనా ప్రారంభం కాలేదు

దశరథ్‌నాయక్, జిల్లా డీఎంఅండ్‌హెచ్‌వో

సదువూ.. సర్కసే..



ఆటోలో విద్యార్థుల అవస్థ

పరిగి: ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుకోవాలంటే చేతిలో పుస్తకం పట్టుకోవడం ఒక్కటే చాలదు. కంప చెట్లు అడ్డొచ్చిన, చలి, వాన, ఎండలు వచ్చిన బస్సు టాప్‌పై ప్రయాణం చేసే సర్కస్ ఫీట్లు చేయాలి. బస్సును పట్టుకొని వేలాడుతూ వెళ్లగలిగే సహసవంతులై ఉండాలి. సర్కస్‌ను తలపించే దృశ్యాలు పరిగి ప్రాంతంలో నిత్యకృత్యాలుగా మారాయి. తమ పిల్లలను పాఠశాలలు,కళాశాలలకు పంపించే తల్లిదండ్రులు నిత్యం ఇంటికోచ్చే దాకా ఆందోళన తప్పడం లేదు. విద్యార్థులు నిత్యం ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని నిత్యం రాకపోకలు నిర్వహిస్తున్నారని విద్యార్థులు, తల్లిదండ్రులు వాపోతున్నారు. విద్యార్థులు ప్రయాణించడానికి సరిపడా బస్సులు లేక అవస్థలుపడుతున్నారు. ఒక్క పరిగి ఆర్టీసి డిపో ద్వారా దాదాపు ఎనిమిది నుంచి 10 వేల వరకు విద్యార్థులకు బస్సుపాసులను జారీ చేసినట్లు తెలుస్తున్నది. ఒక్క పరిగి పట్టణంలోని దాదాపు 12 వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. నిత్యం పరిగి డివిజన్‌లోని దోమ-గుండాల్, కులకచర్ల-మరికల్-చౌడాపూర్, ముజాహిద్ పూర్, దాదాపూర్-పరిగి, ఇబ్రాహింపూర్; సయ్యద్ పల్లి, లాల్‌పహాడ్-పరిగి, కంకల్-పరిగి, మన్నెగూడ-పూడూరు, పరిగి-వికారాబాద్, పరిగి-బొంరాసిపేట్, తుంకిమెల్ల, కొడంగల్ తదితర రూట్లలో సరిగ్గా బస్సులు లేక విద్యార్థులు రాకపోకలు అష్టకష్టాలు పడుతున్నారు. నిత్యం పరిగి,పూడూరు, దోమ, కులకచర్ల, బొంరాసిపేట్, కొడంగల్ మండలాల్లో ఎక్కడో ఓ చోట బస్సులను నిలిపివేయడం, ధర్నాలు నిర్వహించడం జరుగుతున్నాయి. అయినా ఆర్టీసీ అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

అసలు బస్సు సౌకర్యం లేని గ్రామాలు

రోడ్డు సౌకర్యం ఉన్నా ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తామని చెబుతున్న అధికారుల, ప్రజాప్రతినిధుల మాటలు నేటికి నేరవేరడం లేదు. పరిగి మండలం లక్ష్మీదేవిపల్లి, నారాయణపూర్, నర్సయ్యగూడ, రావులపల్లి, బర్కత్‌పల్లి, రుకుంపల్లి, చిగురాల్‌పల్లి, రూప్‌ఖాన్‌పేట్, దోమ మండలం బ్రహ్మణ్‌పల్లి, పొతిరెడ్డిపల్లి, బట్లచందారం, గంజీపల్లి, అనంత్‌రెడ్డిపల్లి, శివారెడ్డిపల్లి, ఖమ్మంనాచారం, మైలారం, దోర్నాల్‌పల్లి, కులకచర్ల మండలం చాకల్‌పల్లి, మొగుళ్ళపల్లి, తిర్మలాపూర్, అల్లాపూర్ బొంరాసిపేట్, కొడంగల్ మండలాల్లో పలు గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ఆయా గ్రామాల నుంచి వివిధ ప్రాంతాలకు పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

స్పెషల్ బస్సులు నడిపించేందుకు చర్యలు



పాఠశాల, కళాశాల విద్యార్థులకు కోసం ప్రత్యేక ట్రిప్పులు తిప్పుతున్నారు. పరిగి డిపోలో ఉన్న 35 ఆర్డీనరీ బస్సులను ఉదయం సాయంత్రం విద్యార్థులకు బస్సుపాసులు జారీ చేసిన గ్రామాలకు కొనసాగుతున్నాయి. ఇంకా ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే మా దృష్టికి తీసుకవస్తే కొత్తగా నడిపించేందుకు చర్యలు తీసుకుంటాం.

మోహన్‌రావు, డీఎం, పరిగిడిపో

అక్రమ తవ్వకాలు ఆపాలని సబ్‌కలెక్టర్‌కు ఫిర్యాదు

తాండూరు: మండలం పరిధిలో ఓగీపూర్‌లోని సర్వేనెంబర్ 129/21లో అక్రమంగా నాపరాయి గని తవ్వకాలు చేస్తున్నారని, వెంటనే అక్రమ మైనిం గ్ నిలుపుదల చేయాలని సబ్‌కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు. సర్వేనెంబర్-129లో 2 ఎకరాల భూమికి సంబంధించి ఆకుల రాములు కొన్నేళ్ల క్రితం మృతి చెందగా, అప్పటి నుంచి విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెంబర్-155ను కొనసాగిస్తున్నారని, ఓగీపూర్ గ్రామానికి చెందిన భీమమ్మ సబ్‌కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సర్వేనెంబర్ 129/21లో 2 ఎకరాల భూమి తనదైనప్పటికీ కొందరు బడా నేతలు అక్రమ మైనింగ్ చేస్తూ రాయల్టీ పర్మిట్లు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

కులకచర్ల: మండల పరిధిలోని టీఆర్‌ఎస్ గిరిజన నాయకుడు మక్తవెంకటాపూర్ వాసి పులి రాములు, టీడీపీ గిరిజన నాయకులు సాల్వీడ్‌వాసి మాణిక్‌నాయక్ ఆదివారం పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో డీసీఎమ్మెస్ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు విఠల్‌నాయక్, శివరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

బంగారు తెలంగాణ సాధనకు బాటలు వేద్దాం

● రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి

వికారాబాద్ రూరల్: బంగారు తెలంగాణ సాధనకు సీఎం కేసీఆర్ అడుగుజాడల్లో నడుద్దామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పి.మహేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన నివాసంలో మంత్రి మహేందర్‌రెడ్డి, రాష్ట్ర విద్యా మౌలిక వనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాగేందర్‌గౌడ్, ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో నవాబుపేట మండలం అక్నాపూర్ మాజీ ఎంపీటీసీ బందయ్యగౌడ్, ఉప సర్పంచ్ బందయ్య, మాజీ సర్పంచ్ తలారి నర్సింహులుతో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్‌ను వీడి టీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలకు కోట్లాది నిధులను కేటాయించి అమలు చేస్తున్నారన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ లాంటి కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి కాంగ్రెస్‌తో పాటు ఇతర పార్టీల నాయకులు టీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆయన తెలిపారు. పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేసి పథకాలను పేదల దరికి చేర్చాలని ఆయన సూచించారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ ప్రగతి ఫలాలు గ్రామాలలో అమలు పరుస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. చేవెళ్ల అభివృద్ధికి కోట్లాది నిధులు అందించావున్నారు. మంత్రి మహేందర్‌రెడ్డి నాయకత్వంలో మరిన్ని నిధులు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. టీఆర్ఎస్‌లో చేరిన వారిలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు పి.చంద్రశేఖర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నిరంజన్, మైనారిటీ నాయకులు ఎండీ. జాఫర్, సలీం, మోయిన్, కాంగ్రెస్ నాయకులు నర్సిములు, సలీం, మల్లేష్, శేఖర్, నర్సిములుగౌడ్, టి.యాదయ్య, కె.జంగయ్య, జి.విజయ్‌స్వామి, కె.నిరంజన్‌తో పాటు 150మంది కార్యకర్తలు ఉన్నారు.



మంత్రి మహేందర్‌రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

రైలు నుంచి జారి పడి యువకుడి మృతి

అనంతగిరి: రైల్లోంచి జారి పడి గుర్తుతెలియని యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన వికారాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం మధ్యాహ్నం జరిగింది. రైల్వే ఎస్ఐ వెంకట్‌రాంనాయక్ తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో మూసి నది రైల్వే బ్రిడ్జిపైన కదులుతున్న రైల్లోంచి పడి మృతి చెందాడు. మృతుడికి సంబంధించిన వివరాలేవి లభించలేదు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు రైల్వే ఎస్ఐ తెలిపాడు.



గుర్తుతెలియని యువకుడి మృతదేహం

జనంలోకి బీజేపీ సంక్షేమ పథకాలు

● రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్యాట బాల్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాల్‌రెడ్డి

తాండూరు: పార్టీ కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను జనంలోకి తీసుకెళ్లాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్యాట బాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం తాండూరు పట్టణంలోని ఆర్యవైశ్య కల్యాణ మంటపంలో పట్టణ బీజేపీ కార్యవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించి 2019 ఎన్నికల నాటికి బీజేపీ రాష్ట్రంలో బలమైన శక్తిగా ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి వార్డుల్లో బీజేపీని బలోపేతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత విషయాలు, బూత్‌ల పటిష్టత, సంక్షేమ పథకాల విస్తృత ప్రచారం, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించారు. బీజేపీ పార్టీ చేపట్టబోయే కార్యచరణ గురించి సుధీర్ఘ చర్చ జరిపి రాజకీయ తీర్మానం చేశారు. ఈసమావేశానికి పట్టణ బీజేపీ అధ్యక్షుడు బంట్వారం భద్రేశ్వర్ అధ్యక్షత వహించగా, పార్టీ ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్ పార్టీ కార్యక్రమాల నివేదికను చదివి వినిపించారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ ప్రధానకార్యదర్శి యు.రమేష్, పాండుగౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నాగారం నర్సింహులు, రాష్ట్ర మహిళ విభాగం ఉపాధ్యక్షురాలు, కౌన్సిలర్ బొప్పి అంజలి, జిల్లా బీజేపీ బీసీ సెల్ అధ్యక్షుడు బొప్పి సురేష్, అసెంబ్లీ కన్వీనర్ గాజుల శాంత్‌కుమార్, మాజీ కౌన్సిలర్ కృష్ణ, తాండూరు పట్టణ సంఘటన కార్యదర్శి శ్రీధర్, కిసాన్‌మోర్చ ప్రతినిధి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏక్‌బార్ దేకో నయాగరా

వికారాబాద్ అర్బన్: వికారాబాద్ ప్రాంత ప్రజలకు సైతం తెలియని ఓ జలపాతం మన వికారాబాద్ పట్టణంలో కనువిందు చేస్తుంది. ఆ జలపాతానికి ఆ ఊరి గ్రామస్తులు మా ఊరి నయగరా అని సంబోదిస్తారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షంతో ఆ నయగరా లోని జలధార పారుతూ కనువిందు చేస్తుంది. మండల పరిధిలోని మద్గుల్‌చిట్టంపల్లి గ్రామ సమీపంలోని అడవి ప్రాంతంలో ఉన్న ఈ జలపాతం మరింత వర్షం వస్తే పర్యాటకులను కనువిందు చేయడానికి సిద్ధంగా ఉంది. మరేందుకు ఆలస్యం వర్షం పడితే దారులని మద్గుల్ చిట్టంపల్లి వైపు పరుగులు తీయండి.



మద్గుల్ చిట్టంపల్లి సమీపంలోని వాటర్‌ఫాల్

జిల్లాలో ముసురు ..

జిల్లాలో ఆదివారం ముసురుతో కూడిన వర్షం కురిసింది. ఉదయం వికారాబాద్‌లో ఓ మోస్తరు వర్షం కురియగా, తాండూరు, పరిగి, కొడంగల్ ప్రాంతాల్లో ముసురుతో కూడిన వర్షం కురిసింది. రోజంతా తుంపర్ల మాదిరిగా ముసురు కురిసింది. ఆకాశం మేఘావృతమైనా ఆశించిన స్థాయిలో వర్షం కురియలేదు.

గంగామాతకు పూజలు



తొట్టెలను నీటిలో వదులుతున్న రజకులు

పెద్దేముల్: మండల కేంద్రంలో గంగామాత ఉత్సవ పూజలు ఘనంగా నిర్వహించారు. పెద్దేముల్ గ్రామానికి చెందిన రజకులు వారి కులదేవతగా కొలిచే గంగాదేవికి ఆదివారం పూజలు జరిపారు. గ్రామ సమీపంలోని వాగువద్దకు వెళ్ళి అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తొట్టెలను నీటిలో వదిలేశారు. వాటిలో దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. గంగ ఎల్లప్పుడు నీటితో పారుతుండాలని కోరుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలతో గ్రామం సస్యశ్యామలంగా మారాలని వేడుకున్నారు. అనంతరం గ్రామస్థులు, బంధు, మిత్రులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి

ప్రాంతీయ కార్యాలయం, రామచంద్రాపురం

25-35/11, తులసిరెడ్డి కాంప్లెక్స్, 2వ అంతస్తు, మండల కార్యాలయం సమీపాన, ఆర్.సి.పురం, సంగారెడ్డి జిల్లా, ఫోన్ నం.08455-280200

ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

భారత ప్రభుత్వం, పర్యావరణ & అటవీ మంత్రిత్వ శాఖ ప్రకటన నం. S.O. 1533, తేది: 14.09.2006 మరియు అందులోని సవరణల ప్రకారం, M/s రాధా స్మెల్టర్స్ లిమిటెడ్‌చే ప్రతిపాదించబడిన ఇండక్షన్ ఫర్నేసెస్ మరియు రోలింగ్ మిల్ మెర్జర్ మరియు ఎక్స్‌పాన్షన్ ప్రాజెక్ట్ కొరకు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహణకు ఇందుమూలంగా ప్రకటించడమైనది.

1. కంపెనీ పేరు, నమోదిత కార్యాలయం చిరునామా	M/s రాధా స్మెల్టర్స్ లిమిటెడ్, 8-2-269/S/ప్లాట్ నం.75, సాగర్ సొసైటీ, రోడ్ నం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. సంప్రదించు నం.040-40142774. ఇ-మెయిల్:radhasmelters@yahoo.co.in
2. ప్రాజెక్ట్ ప్రదేశం:	సర్వే నం.327, 328 & 338/A2, చిన్నశంకరంపేట్-R (V&M), మెదక్ జిల్లా.
3. సంప్రదించాల్సిన అధీకృత వ్యక్తిపేరు, చిరునామా మరియు ఫోన్ నంబరు	శ్రీ రాకేష్ సాబూ, G.M, 8-2-269/S/ప్లాట్ నం.75, సాగర్ సొసైటీ,రోడ్ నం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. సంప్రదించు నం. 040-40142774, మొబైల్ నం.9010095845 ఇ-మెయిల్:radhasmelters@yahoo.co.in
4. ప్రాజెక్ట్ మూలధన వ్యయం	రూ.22.00కోట్లు (ఎక్స్‌పాన్షన్ ప్రాజెక్ట్ వ్యయం)
5. ప్రాజెక్ట్ కన్సల్టెంట్/ఎన్విరాన్‌మెంట్ కన్సల్టెంట్ పేరు	M/s పృథ్వీ ఎన్విరోటెక్ (P) లిమిటెడ్, ప్లాట్ నం.184/C, లాన్‌హౌస్, 4వ అంతస్తు, వెంగళ్‌రావునగర్, హైదరాబాద్-500038. ఫోన్ నం.040-40179770 ఇ-మెయిల్: info@pridhvienviro.com, pvr@pridhvienviro.com
6. యాక్టివిటి/కెపాసిటీ లైన్:	మెటలర్జికల్ ఇండస్ట్రీ (ఫెర్రస్ మరియు నాన్ ఫెర్రస్) {EIA నోటిఫికేషన్, 2006 షెడ్యూల్‌లోని ప్రాజెక్ట్ యాక్టివిటీ 3 (a)} విస్తరణ తరువాత కెపాసిటి: M.S బిల్లెట్స్-4, 26, 465 TPA, TMT బార్స్ మొదలైనవి-4,16,988 TPA.
7. ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన తేది/సమయం/ప్రదేశం	**తేది: 22.09.2017 (శుక్రవారం) ఉ.11.00 గం.కు ప్రదేశం: మెదక్ జిల్లా, చిన్నశంకరంపేట్-R (V&M) సర్వే నం.327, 328 & 338/A2 వద్ద ప్రాజెక్ట్ స్థలానికి ఎదురుగా ఖాళీ స్థలంలో**

8. ప్రతిపాదిత ప్రాజెక్ట్ EMP రిపోర్ట్ & డ్రాఫ్ట్ EIA & ఎగ్జిక్యూటివ్ సమ్మరీ (తెలుగు & ఇంగ్లీష్) లభ్యత ప్రదేశం:

i. కలెక్టర్ & జిల్లా మెజిస్ట్రేట్ కార్యాలయం, మెదక్, మెదక్ జిల్లా.
ii. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, జిల్లా పరిషత్ కార్యాలయం, సంగారెడ్డి, సంగారెడ్డి జిల్లా
iii. జనరల్ మేనేజర్ కార్యాలయం, డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ సెంటర్, మెదక్, మెదక్ జిల్లా.
iv. ఎన్విరాన్‌మెంటల్, ఫారెస్ట్, క్లైమెట్‌చేంజ్ మంత్రిత్వ శాఖ కార్యాలయం, ప్రాంతీయ కార్యాలయం (సౌత్ ఈస్ట్ జోన్), 1వ అంతస్తు, హ్యాండ్లూమ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్, 34, కేథడ్రల్ గార్డెన్ రోడ్, నుంగంబాక్కం, చెన్నై-600034
v. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయం, A-3, I.E, పర్యావరణ భవన్, సనత్‌నగర్, హైదరాబాద్-500018
vi. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయం, జోనల్ ఆఫీస్, 25-35/11, తులసిరెడ్డి కాంప్లెక్స్, ఆర్.సి.పురం, సంగారెడ్డి జిల్లా.
vii. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయం, ప్రాంతీయ కార్యాలయం, ఆర్.సి.పురం, సంగారెడ్డి జిల్లా.
viii. రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్ కార్యాలయం, మెదక్, మెదక్ జిల్లా.
ix. తహసీల్దార్ కార్యాలయం, చిన్నశంకరంపేట్-R (M), మెదక్ జిల్లా.
x. గ్రామపంచాయతీ కార్యాలయం, చిన్నశంకరంపేట్-R (V), మెదక్ జిల్లా

పర్యావరణ & అటవీ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం, ప్రకటన నం.S.O 1533, తేది: 14.09.2006 ప్రకారం, ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 30 రోజులలోగా ప్రజల నుండి సలహాలు, సూచనలు, అభిప్రాయాలు కోరబడుతున్నవి. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధికారి అయిన దిగువ సంతకందారుకు ప్రజలు తమ సలహాలను వ్రాతపూర్వకంగా పంపవచ్చును మరియు పైన నిర్దిష్టపరిచిన తేది, సమయం మరియు ప్రదేశంలో ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనవచ్చును.

ప్రదేశం: రామచంద్రాపురం సం/-
తేది: 21.08.2017 ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్

ఆంధ్రజ్యోతి

పరిగి

4

వికారాబాద్, సోమవారం 21 ఆగస్టు 2017

• పరిగి • పరిగి రూరల్ • కుల్కచర్ల • దోమ • పూడూరు



మండల పరిధిలోని ఇప్పాయిపల్లి మల్లన్న జాతర ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగింది. మల్లన్నస్వామిని గ్రామం నుంచి గుట్టపైకి ఊరేగింపుగా తీసుకెళ్లారు. సాయంత్రం శకటోత్సవం ఘనంగా జరిగింది. మహిళలు బోనాలను ఊరేగింపుగా తీసుకొచ్చి దేవాలయం చుట్టు ప్రదక్షిణలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసం చివరి ఆదివారం ఇక్కడ మల్లన్న జాతర జరుగుతుంది. **-కులకచర్ల**

సిగ్నల్స్ ఉంటేనే రేషన్ సరుకులు

• నెల దాటుతున్నా అందకపోవడంతో లబ్ధిదారుల ఆందోళన

కులకచర్ల: రేషన్ షాపుల్లో ఈ-పాస్ విధానంతో నిత్యావసర సరుకులు పొందేందుకు సిగ్నల్ సమస్య ఏర్పడింది. సరుకుల కోసం షాపుకు వచ్చిన లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత జూలై నుంచి రేషన్ షాపుల్లో ప్రభుత్వం ఈ-పాస్ విధానం ప్రవేశపెట్టింది. ప్రభుత్వం అందించిన సిమ్ కార్డులతో ఈ-పాస్‌కు సిగ్నల్ అందక రేషన్ బియ్యం పొందేందుకు ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. మండల పరిధిలో పాలమూరు జిల్లాలో విలీనమైన గ్రామాలతో పాటు 36 రేషన్ షాపులు ఉన్నాయి. చాలా గ్రామీణ ప్రాంతాల్లో రేషన్ పొందేందుకు సిగ్నల్ ఇబ్బందికరంగా మారింది. కొంత మంది డీలర్లు తమ సొంత మొబైల్ సిమ్‌కార్డులు వినియోగించి సరుకుల పంపిణీ చేస్తున్నారు. ఘనాపూర్, ముజాహిత్‌పూర్, లింగంపల్లి, కుస్మసముద్రం, అనంతసాగర్, చెల్లాపూర్ తదితర గ్రామాల్లో



ఘనాపూర్‌లో రేషన్ సరుకుల కోసం క్యూలో నిలబడ్డ ప్రజలు

ఈ-పాస్‌కు సిగ్నల్ అందక రేషన్ సరుకుల పంపిణీలో తీవ్ర జాప్యం జరుగుతోంది. ఆదివారం ఘనాపూర్ గ్రామంలో సరుకుల కోసం రేషన్ షాపుకు వచ్చిన ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. పూర్తిస్థాయిలో సిగ్నల్ రాకపోవడంతో గంటకు ఒకరికి సరుకులు పంపిణీ చేయడం జరిగింది. 20వ తేదీ దాటుతున్నా చాలా గ్రామాల్లో రేషన్ సరుకులు లబ్ధిదారులకు అందలేదు. దీనికి ప్రధాన కారణం సిగ్నల్ రాకపోవడమేనని డీలర్లు వాపోతున్నారు. ఆదివారం ఘణాపూర్ గ్రామంలో లబ్ధిదారులు ఈ-పాస్ విధానం తీరుపై నిరసన వ్యక్తం చేశారు. తమ సొంత సిమ్ కార్డు వేసుకొని రేషన్ సరుకులు లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామని పలు గ్రామాల డీలర్లు చెబుతున్నారు.

సిగ్నల్ లేకుంటే నేరుగా సరుకులు ఇవ్వాలి



మండల పరిధిలోని చాలా గ్రామాల్లో రేషన్ షాపుల్లో సరుకులు పొందేందుకు సిగ్నల్ సమస్య ఏర్పడింది. ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఘనాపూర్ గ్రామంలో మూడు రోజులుగా సిగ్నల్ సమస్య తీవ్రంగా ఉంది. సిగ్నల్ లేని గ్రామాల్లో ప్రజలకు నేరుగా సరుకులు అందించాలి. రేషన్ సరుకులు అందకుంటే ప్రజలు నష్టపోతారు. ఉన్నతాధికారులు ఈ విషయంపై స్పందించాలి.

-గోపాల్‌గౌడ్, ఘనాపూర్



రాజీవ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

స్వర్గీయ ప్రధాని రాజీవ్‌కు ఘన నివాళి

పరిగి: స్వర్గీయ ప్రధాని రాజీవ్‌గాంధీ ఆశయసాధనకు కృషి చేయాలని పరిగి మండల కాంగ్రెస్ నాయకులు టి.వెంకటేశ్, ఎదిరె కృష్ణ, చిన్ననర్సింహులు, ఆనెం ఆంజనేయులు అన్నారు. ఆదివారం రాజీవ్‌గాంధీ 73వ జయంతి సందర్భంగా పరిగిలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేద ప్రజల ఆశాజ్యోతి రాజీవ్ అని, రాజీవ్ అమలు చేసిన పథకాలు పేదల్లో చిరస్థాయిగా నిలిచిపోతున్నాయన్నారు. ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీని తీసుకొచ్చిన ఘనత రాజీవ్‌దేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్‌అక్బర్, సర్వర్, షైపాల్, జగన్, ఖదీర్, మీర్జా, ప్రేమ్ పాల్గొన్నారు.

పింఛన్ ఇప్పించాలని వికలాంగుడి వినతి

కులకచర్ల: పింఛన్ మంజూరు చేసి ఆదుకోవాలని కులకచర్ల గ్రామానికి చెందిన వికలాంగుడు బందయ్య విజ్ఞప్తి చేస్తున్నాడు. ఆదివారం సర్పంచ్ జానక్‌రాంను కలిసి తన ఆవేదనను వ్యక్తపరిచాడు. సదరం ద్వారా వికలాంగ ధ్రువ పత్రం పొందాడు. పుట్టుకతో కుడి కన్ను గుడ్డి, రెండు చేతులు చచ్చుబడి ఉన్నాయి. తినడానికి కూడా చేతులు పని చేయవు. ఆసరా పింఛన్ కోసం పలు మార్లు దరఖాస్తు చేసుకున్నా మంజూరు కాలేదు. చివరికి కలెక్టర్‌ను కలిసి విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోయిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. అధికారులు స్పందించి వికలాంగుడైన బందయ్యకు పింఛన్ మంజూరు చేయాలని సర్పంచ్ తెలియజేశారు.



అడవి పందుల దాడిలో ధ్వంసమైన మొక్కజొన్న పంట

అడవి పందుల దాడితో మొక్కజొన్న పంటకు నష్టం

కులకచర్ల: కులకచర్ల గ్రామానికి చెందిన బండి అనంతయ్య తన 2 ఎకరాల పొలంలో మొక్కజొన్న పంట సాగు చేశాడు. సాగుకోసం రూ.20 వేలు ఖర్చు చేశాడు. మొక్కజొన్న పంటకు ఇప్పుడే కంకులు పడుతున్నాయి. శనివారం రాత్రి అడవి పందుల గుంపు పంటపై పడి తీవ్రంగా నష్టపరిచాయి. ఒక ఎకరా పంట పందుల దాడిలో ధ్వంసమైంది. అప్పు చేసి పంట సాగు చేశానని, అడవి పందుల దాడితో పంట పూర్తిగా ధ్వంసమైందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

మాంసం సరఫరాకు టెండర్ల ఆహ్వానం

కులకచర్ల: జిల్లాలోని గిరిజన గురుకుల పాఠశాలల్లో పొటేలు మాంసం సరఫరా చేసేందుకు టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు గిరిజన గురుకుల కో-ఆర్డినేటర్, బండవెల్కిచర్ల గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశం ఆదివారం తెలిపారు. జిల్లాలోని బండవెల్కిచర్ల, పరిగి, కోడంగల్, తాండూరులో గల గిరిజన గురుకులాల పాఠశాలలకు పొటేలు మాంసం సరఫరా చేయాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు టెండరు కోసం దరఖాస్తులు ఇవ్వడం జరుగుతుందన్నారు. 26న వికారాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో టెండర్లు ఓపెన్ చేస్తారని, జాయింట్ కలెక్టర్ ఆధీనంలో ఎంపిక జరుగుతుందని తెలిపారు.

మండల పరిధిలోని కెరవెళ్లి గ్రామంలో ఆదివారం దర్గా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గంధాన్ని గ్రామ వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, అందరూ సుఖశాంతులలో ఉండాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. **-పూడూరు**



గ్రామాల అభివృద్ధికి నిధులు: ఎమ్మెల్యే

కులకచర్ల: గ్రామాల అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తానని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని ముక్తవెంకటాపూర్ గ్రామంలో రూ.13 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసి మాట్లాడారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని తెలిపారు. తన ప్రత్యేక అభివృద్ధి నిధులు గ్రామాల అభివృద్ధి కోసం కేటాయిస్తామని తెలిపారు. అన్ని గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో డీసీఎమ్మెస్ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, మార్కెట్ కమిటి ఛైర్మన్ సుధాకర్ రెడ్డి, సర్పంచ్ సంధ్యారాణి, ఎంపీటీసీ బుడ్డమ్మ, టీఆర్ఎస్ నాయకులు రాజప్ప, నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్, భరత్ కుమార్, గ్రామస్థులు పాల్గొన్నారు.



భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

ముదిరాజ్ యువసేన

అధ్యక్ష, కార్యదర్శులుగా అనిల్, బాబు



అనిల్, బాబు

పరిగి: ముదిరాజ్ మండల యువసేన పరిగి మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షులుగా పి.మాణిక్యం (మిట్టకోడూరు); బి.రాములు (మాదారం), అధ్యక్షుడిగా కావలి అనిల్‌కుమార్ (పరిగి), ప్రధాన కార్యదర్శిగా బి.బాబు (పరిగి), ఉపాధ్యక్షులు కె.రవికుమార్ (ఇబ్రహింపూర్), రాంచంద్రయ్య (మిట్టకోడూరు), బి.ఆంజనేయులు(రాఘవాపూర్), నర్సింహులు (రూఫ్‌ఖాన్‌పేట్), వి.శ్రీనివాస్ (మల్కాపూర్), పి.రమేశ్ (పరిగి), మొగులయ్య (ఖుదావంద్‌పూర్), నాగరాజు (పరిగి), కాశీనాథ్ (రూఫ్‌ఖాన్‌పేట్), వెంకట్‌రాములు (రంగంపల్లి), కార్యదర్శులుగా బి.వెంకటేశ్ (మాదారం), పండరి (రూఫ్‌ఖాన్‌పేట్), పి.శ్రీనివాస్ (చిట్యాల్), బాలరాజ్ (నర్సయాగూడ), శ్రీకాంత్ (పరిగి), చంద్రశేఖర్ (సయ్యద్‌పల్లి), ఆర్.సంతోష్ (పరిగి), బి.బాబయ్య (మిట్టకోడూరు), టి.శేఖర్ (ఇబ్రహింపూర్), నరేష్‌కుమార్ (ఖుదావంద్‌పూర్), పి.శివ (రుకుంపల్లి), కన్వీనర్‌గా పి.బాబయ్య (పరిగి), కోశాధికారిగా బి.శ్రీనివాస్ (పరిగి), సలహాసంఘం సభ్యులుగా జి.లక్ష్మయ్య (పరిగి), నాగేశ్వన్, మాణిక్యం, శ్రీనివాస్, మల్లేశం, పి.వెంకటేశ్ ఎన్నికయ్యారు.

నేటి నుంచి శ్రావణమాసపు ఉత్సవాలు

కులకచర్ల: మండల పరిధిలోని బండవెల్కిచర్ల పాంబండ రామలింగేశ్వర స్వామి శ్రావణమాస ఉత్సవాలు సోమవారం నుంచి జరుగనున్నాయి. భక్తుల రద్దీని బట్టి నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

బాధిత కుటుంబాన్ని

ఆదుకుంటాం: ఎమ్మెల్యే

కులకచర్ల: ఇల్లు దహనమై సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం అందేవిధంగా కృషి చేస్తామని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. కులకచర్ల గ్రామానికి చెందిన అవుసుల ప్రభావతి వారం రోజుల క్రితం ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో హైదరాబాద్ వెళ్లారు. గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం విరగ్గొట్టి నిప్పంటించారు. దీంతో ఇంట్లో అన్ని వస్తువులు దహనమైనాయి. ఆదివారం బాధితురాలు ప్రభావతి కుటుంబానికి ఎమ్మెల్యే రూ.5 వేల నగదు, వంట పాత్రలు అందజేశారు. ఇల్లు దహనానికి పాల్పడ్డ వారిపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీసీఎమ్మెస్ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శేరి రాంరెడ్డి, అంజిలయ్యగౌడ్, కనకం మొగులయ్య, రవినాయక్, కృష్ణారెడ్డి, విఠల్‌నాయక్, భరత్ కుమార్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

'నిరుద్యోగులకు రూ.10 లక్షల రుణాలు ఇవ్వాలి'

కులకచర్ల: నిరుద్యోగ యువతకు ప్రభుత్వం రూ.10 లక్షల రుణ సహాయం అందించి ఆదుకోవాలని వైఎస్ఆర్ సీపీ జిల్లా అధ్యక్షుడు కొళ్ల యాదయ్య తెలిపాడు. ఆదివారం చౌడాపూర్‌లో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎంతో మంది యువకులు ఉద్యోగాలు లేక వృథాగా ఉన్నారన్నారు.

కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యూనిక్ హైమద్ ఖాద్రి, మండల అధ్యక్షుడు వెంకటేష్, పార్టీ నాయకులు నర్సింహులు, రాములు, నరేష్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

హిందీ భాష సులభమైనది

• హిందీ కేంద్ర వ్యవస్థాపక్ గాంధీ

పరిగి: దేశ మాతృ భాష అయిన హిందీ భాష ఏటేటా ఆదరణ కోల్పోతోందని, దీనిని బతికించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని హిందీ కేంద్ర వ్యవస్థాపక్, ఏపీ హిందీ ప్రచార సభ కోశాధికారి జి.గాంధీ అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో హిందీ ప్రచార సభ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆదివారం పరిగిలో జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో హిందీ భాషపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు వివిధ గ్రామాల నుంచి 165 అభ్యర్థులు పరీక్షలు రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందీ భాష ఆదరణకు నోచుకోకపోవడానికి మన ప్రభుత్వాలే కారణమన్నారు. తమిళనాడు, కేరళ ప్రభుత్వాలు హిందీని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయని పేర్కొన్నారు. సర్పంచ్ విజయమాల మాట్లాడుతూ, ఇలాంటి వ్యాసరచన పోటీలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లోని ప్రతిభ బయటకు వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో హిందీ పండిత్‌లు బిలాల్, జి.అనిత, ప్రియ, బాలకృష్ణ పాల్గొన్నారు.

మండలంలో భారీ వర్షాలు కురువకపోయినా, రెండు రోజుల నుంచి కురుస్తున్న ముసురు వర్షాలకు మొక్కజొన్న, జొన్న, కంది తదితర పంటలు పచ్చదనంతో కళకళలాడుతున్నాయి. మండల పరిధిలోని బొంపల్లి, శివారెడ్డిపల్లి, ఊటుపల్లి గ్రామాల్లోని నల్లరేగడి భూముల్లో పంటలకు ఎలాంటి నష్టం వాటిల్లలేదు. ఇసుక, ఎర్రమట్టి భూముల్లో వేసిన పంటలు దెబ్బతిన్నాయి. **-దోమ**



వయోజనులకు ఎన్ఐఓఎస్ పరీక్షలు



దౌల్తాబాద్: ఎన్ఐఓఎస్ పరీక్షలు ఆదివారం నిర్వహించారు. మండలంలోని 200 మందికి 20 గ్రామ పంచాయతీల్లో పరీక్షలు నిర్వహించగా 161 మంది వయోజనులు పరీక్షలు రాసినట్లు సాక్షరభారత్ మండల కో ఆర్డినేటర్ వెంకటేశ్ తెలిపారు. ఆదివారం మండలంలోని ఆయా గ్రామాల్లో సాక్షరభారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షలు సజావుగా కొనసాగాయి.

నాణ్యతకు తిలోదకాలు

● సబ్‌స్టేషన్ ప్రహరీ నిర్మాణంలో నాణ్యతకు తూట్లు
● విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటులో జాప్యం

కొడంగల్‌రూరల్: విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రహరి నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలు ఇవ్వడంతో నిర్మాణం కొనసాగుతుండగానే పెచ్చులూడి పడుతుంది. అధికారుల పర్యవేక్షణలో కొనసాగాల్సిన పనులు ఇష్టానుసారంగా చేపట్టడంతో పాటు విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణంలో తీవ్ర జాప్యం జరుగుతుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని అన్నారం గేటు సమీపంలో రూ.1 కోటి 85 లలతో మంజూరైన 33 /11 కేవీ విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణ పనులకు రాష్ట్ర రవాణా శాఖామాత్యులు గత సంవత్సరం శంకుస్థాపన చేశారు. దీంతో సదరు కాంట్రాక్టర్ ప్రహరీ నిర్మాణ పనులను ప్రారంబించారు. పనులు నత్తనడకన కొనసాగడంతో పాటు పనుల్లో నాణ్యత లోపాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణలో కొనసాగాల్సిన పనులు ఆ శాఖ అధికారులేవరూ పర్యవేక్షించక పోవడంతో గుత్తేదారు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ నాణ్యతాప్రమాణాలకు తూట్లు పొడుస్తున్నారు. నాణ్యమైన ఇసుకను వాడాల్సి ఉన్నా దుబ్బఇసుకతో పనులు చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రహరి గోడ నిర్మాణం కోసం చేపట్టిన బెస్‌మెంట్ క్యూరింగ్ చేసే సమయంలో సిమెంట్ తొలగిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంత్రి శంఖుస్థాపన చేసి దాదాపు 10 నెలలు గడుస్తున్నా బెస్‌మెంట్ పూర్తిస్థాయిలో నిర్మాణం కాలేదని, సబ్‌స్టేషన్ ఎప్పుడు అందుబాటులోకి వస్తుందని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనుల్లో నాణ్యత పాటిస్తూ వేగంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


నిలిచిపోయిన నిర్మాణపనులు

ఘనంగా పరమేశ్వర ఆలయంలో లక్ష బిల్వార్చన

బొంరాస్‌పేట్: శ్రావణ మాసం ముగింపు సందర్భంగా పరమేశ్వర ఆలయంలో సహస్ర బిల్వార్చనను ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి సమీపంలోని పరమేశ్వరుడి గుట్టపై వెలిసిన పరమేశ్వర ఆలయంలో ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరిసర గ్రామాలకు చెందిన భక్తులు స్వామివారి దర్శనంలో పాల్గొన్నారు. పరిసర గ్రామాలకు చెందిన 40 మంది జంటలతో స్వామివారికి సహస్ర బిల్వార్చన నిర్వహించారు. ఆలయ పూజరి శాంతకుమార్ వధూవరులతో జంటలుగా బిల్వార్చన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం స్వామివారి సన్నిధిలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమానికి పరిసర గ్రామాలకు చెందిన భక్తులు హాజరయ్యారు.


స్వామివారి పూజల్లో భక్తులు

'బీజేపీ గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలి'


దౌల్తాబాద్‌లో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

దౌల్తాబాద్: 2019 ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ నాయకులు రాంచందర్, పెంటయ్యగుప్త పిలుపునిచ్చారు. ఆదివారం వారు మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. అన్ని గ్రామాల్లో బూత్‌స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ గెలుపుకు కృషి చేయాలని సూచించారు. టీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల అమలు తీరుపై కార్యకర్తలు ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు కూరవెంకటయ్య, సతీశ్, కుంద్రునర్సిములు, మోహన్‌రెడ్డి, రవీంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు అంబురామన్న జాతర


అంబురామన్న మూలవిరాట్టు

పెద్దేముల్ : దట్టమైన అడవి...అక్కడ ప్రకృతి అందాలు ఆరబోసినట్లు ఉంటుంది. అందులో నుంచి నిత్యం ప్రవహించే సెలయేరు. అందులో వెలసిన అంబురామేశ్వర ఆలయం. దేవాలయం పరిసర ప్రాంతమంతా పకృతి రమనీయమైన అందాలు చూపరులను ఇట్టే ఆకట్టుకుంటాయి. ఈదేవాలయం పెద్దేముల్ మండలంలోని తట్టెపల్లి, పాషాపూర్ గ్రామాల మధ్య గల అటవీ ప్రాంతంలో ఉంటుంది. దేవాలయం వద్ద లోయలోకి వేళ్ళే ముందు పైన మనకు ఒక్కచుక్కనీరు కూడా కనిపించదు. కాని లోయలోని దేవాలయం వద్దకు చేరుకోగానే గలగల పారుతున్న సేలయేరు దర్శనమిస్తుంది. శ్రావణమాసం చివరి సోమవారం నాడు జాతర జరుగుతుంది. ఇక్కడి దేవాలయానికి ఒక చరిత్ర కూడా ఉంది. పాండవులు వనవాసం చేసే సమయంలో ఇక్కడి లోయలోని జమ్మిచెట్టుపై వారి అంబులు దాచిపెట్టినట్లు చెపుతుంటారు. వారి అంబులు ఇక్కడ దాచిపెట్టడం వల్ల ఈదేవాలయానికి అంబురామన్న దేవాలయం అని పేరువచ్చినట్లు పూర్వీకులు చెపుతుంటారు. శ్రావణమాసంలో చాలా మంది నిష్టను పాటించి ఉపవాసాలు చేస్తారు. మద్యం, మాంసాహారం మాని శని, సోమవారాల్లో ఉపవాసదీక్షలు చేపడతారు. అలాంటి వారు శ్రావణమాసం చివరి సోమవారం నాడు అంబురామన్న దేవాలయానికి చేరుకుని ఇక్కడి శివాలయంలో పూజలు నిర్వహించి వారి ఉపవాస దీక్షలు విరమింపజేస్తారు. అక్కడితో వారి ఉపవాస దీక్షలు పూర్తవుతాయి. జాతర సందర్భంగా అంబు రామేశ్వరుడిని దర్శించుకునేందుకు ఇక్కడికి మండల ప్రజలతో పాటు బంట్వారం మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, కర్ణాటక రాష్ట్రం నుండి కూడా అధికసంఖ్యలో భక్తులు వస్తుంటారు.


అంబురామన్న దేవాలయం

దిగొచ్చిన కూరగాయల ధరలు

● పంట చేతికి రావడంతో తగ్గిన కూరగాయల ధరలు
● రోజురోజుకు పెరుగుతున్న ఉల్లి ధరలు


కొడంగల్‌లో విక్రయిస్తున్న కూరగాయలు

కొడంగల్: కూరగాయల ధరలు ఒక్కసారిగా మండిపోవడంతో టమాట, పచ్చిమిర్చి రూ.100 వరకు ధర పలకడంతో సామాన్య ప్రజలు ఉక్కిరిబిక్కిరికి గురయ్యారు. వారం రోజుల క్రితం వరకు పెరిగిన ధరలతో ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు తరచూ తగ్గుతున్న ధరలతో ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు. ఖరీఫ్ పంటల సాగుతో పాటు కూరగాయల సాగును చేపట్టడంతో అవి ఆగస్టు మాసం ప్రారంభంలో వస్తున్న దిగుబడితో కూరగాయల ధరలు కాస్త తగ్గుముఖం పట్టాయి. గత వారానికి ప్రస్తుతానికి పోల్చితే టమాట, మిరపకాయల ధరలు సగానికి సగం తగ్గడం సామాన్య ప్రజలకు ఉపశమనం కలిగిస్తుంది. ప్రస్తుతం టమాట కిలో రూ.40 నుంచి రూ.50 వరకు ధర పలకగా పచ్చిమిర్చి రూ.50 నుంచి రూ.60 వరకు లభిస్తున్నాయి. వంకాయలు కిలో రూ.40, ఆలుగడ్డ కిలో రూ.20, కాకరకాయ కిలో రూ.40, బెండకాయ కిలో రూ.40, చిక్కుడు, చౌడ కాయలు రూ.30 నుంచి రూ.40 వరకు ధర పలుకుతున్నాయి. కానీ ఇప్పటి వరకు అదుపులో ఉన్న ఉల్లిగడ్డ ధరలు పెరగడంతో ప్రజలు మరోసారి ఆందోళనకు గురవుతున్నారు. నియోజకవర్గ ప్రాంతంలో ప్రతి రోజు ఓ చోట జరిగే సంతల్లో కూరగాయలు అందుబాటులో ఉండటంతో ప్రజలకు ఇబ్బందులు తగ్గిపోయాయి.

● పెరుగుతున్న ఉల్లి ధరలు...

తల్లి లాంటి ఉల్లిపాయ ప్రతి వంటకంలో వాడటం అలవాటుగా వస్తుంది. ఉల్లి ధరలు రోజురోజు పెరుగుతుండటంతో సామాన్య ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కిలో రూ.5 నుంచి రూ.10 కిలో ఉండే ఉల్లిగడ్డ ప్రస్తుతం కిలో రూ.30 నుంచి రూ.40 వరకు ధర పలకడం ఇబ్బందులను కలిగిస్తుంది. రాబోయే రోజుల్లో ఉల్లి ధర మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతుండటంతో చాలా మంది ఉల్లిగడ్డను నిల్వ ఉంచుకునేందుకు సన్నధం అవుతున్నారు. కూరగాయల ధరల నియంత్రణకు ప్రభుత్వం దృష్టిసారించి సామాన్య ప్రజలకు వెసులుబాటును కల్పించాలని కోరుతున్నారు.



'రక్తదానానికి యువత ముందుకు రావాలి'


రక్తపరీక్షలు చేస్తున్న సిబ్బంది

బొంరాస్‌పేట్: ప్రమాదాలు, అత్యవసర సమయంలో బాధితులు, రోగులకు రక్తదానం చేసేందుకు యువత ముందుండాలని యంగ్ లీడర్స్ మండల కో ఆర్డినేటర్ నరేందర్‌సాగర్ పిలుపునిచ్చారు. ఆదివారం చిలుముల్‌మైలారం గ్రామంలో యంగ్ లీడర్స్ ఆధ్వర్యంలో యువతకు రక్త నమూనాల పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత తమ రక్త గ్రూపుల వివరాలను తెలుసుకుంటే అత్యవసర సమయంలో మరొకరికి ప్రాణదానం కావచ్చు అన్నారు. ఇప్పటికే మండలంలోని అనేక గ్రామాల్లో యువతకు రక్త పరీక్షలు నిర్వహించి బ్లడ్ గ్రూపులను వివరించినట్లు తెలిపారు. గ్రామంలో 100 మందికిపైగానే రక్త పరీక్షలు నిర్వహించి బ్లడ్ గ్రూపులను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ అలివేలమ్మ, యువకులు దశరత్, కిష్టయ్యగౌడ్, పాల్గొన్నారు.

వికారాబాద్‌లో మినీ స్టేడియం నిర్మాణానికి కృషి

లగోరి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పైలెట్ రోహిత్‌రెడ్డి

అనంతగిరి : వికారాబాద్ జిల్లా కేంద్రంలో క్రీడలను పోత్సహించేందుకు మినీ స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తామని లగోరి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. ఆదివారం జాతీయ లగోరి క్రీడల ముగింపు సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లగోరీ క్రీడను ప్రతి గ్రామానికి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. ప్రస్తుతం ఉన్న బ్లాక్ గ్రౌండ్‌లో క్రీడాకారులకు అనువుగా భవనాన్ని నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు.



పార్వతీ పరమేశ్వరులు, బుగ్గ రామలింగేశ్వరస్వామి

నేడు శ్రీబుగ్గ రామలింగేశ్వరస్వామికి

మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం

పార్వతీ పరమేశ్వరుల కల్యాణం

వికారాబాద్ : శ్రావణమాసం చివరి సోమవారం, అమావాస్య పురస్కరించుకుని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, పార్వతీ పరమేశ్వరుల కల్యాణం నిర్వహిస్తున్నట్లు దేవాలయ ట్రస్టీ ఎస్.ఆత్మలింగం, అర్చకులు శ్రీకాంత్‌స్వామి, శివశంకర్‌స్వామి తెలిపారు. ఉదయం 5గంటలకు బుగ్గ రామలింగేశ్వరస్వామికి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం జరుగుతుందని వారు చెప్పారు. ఉదయం 10 గంటలకు పార్వతీ పరమేశ్వరుల కల్యాణం ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పార్వతీ పరమేశ్వరులకు భక్తులు పట్టువస్త్రాలు, వడి బియ్యం, తలంబ్రాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకోవచ్చని అర్చకులు చెప్పారు. స్వామి వారి కల్యాణోత్సవం పురస్కరించుకుని సోమవారం అభిషేకాలు, అర్చనలు ఉండవని, దర్శనం మాత్రం ఉంటుందని వారు తెలిపారు.

ఘనంగా లక్ష బిల్వార్చన


శివలింగానికి మారేడు బిల్వాలతో అలంకరించిన భక్తులు

ధారూరు : మండల కేంద్రంలోని వీరభద్రేశ్వర, కపిలేశ్వర ఆలయంలో ఆదివారం లక్ష బిల్వార్చన పూజాకార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయంలోని శివలింగానికి రుద్రాభిషేకం చేసి మారేడు బిల్వాలతో అలంకరించి పూజలు నిర్వహించారు. శ్రీ విఘ్నేశ్వర, సుబ్రహ్మణేశ్వర, బసవేశ్వర, వీరభద్రేశ్వర, అమ్మవారి విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి అలంకరణ చేశారు. ఈ సందర్భంగా మహిళలు మారేడు బిల్వాలతో బిల్వార్చన పూజలో పాల్గొని పూజ అనంతరం శివలింగంపై బిల్వాలను పెట్టి మొక్కుకున్నారు. సాయంత్రం పల్లకి సేవ ఊరేగింపు, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. పూజా కార్యక్రమాలను ఆలయ పూజారులు చెన్న బసవయ్యస్వామి, కుమారస్వాములు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

అలుముకున్న ముసురు..

ధారూరు : రెండు రోజులుగా ధారూరు మండలంలో ముసురు అలుముకుంది. వర్షాలు భారీగా కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించడంతో రైతులు ఆశతో వర్షాల కోసం ఎదురుచూశారు. కాని శని, ఆదివారాల్లో మండలంలో ముసురు కమ్ముకుని రాత్రిపూట చిరుజల్లులు కురియడం తప్ప భారీ వర్షం పడలేదు. ప్రస్తుతం ఖరీఫ్ పంటలకు వర్షం ఉపకరిస్తున్న చెరువులు, కుంటలు, వాగుల్లో ఇప్పటివరకు వర్షపు నీరు చేరలేదని రైతులు అంటున్నారు. పత్తి పొలాలకు క్రిమిసంహారక మందులను పిచికారి చేయాలన్న పొలాల సమీపంలోని కుంటల్లో నీరులేక గ్రామాల నుంచి పొలాలకు నీరు తీసుకువెళ్లాల్సి వస్తుందని రైతులు అంటున్నారు. వర్షాకాలం ముగుస్తున్న దశలో కూడా వర్షాలు పడకపోవడం వ్యవసాయ పంటలకు దెబ్బ అని రైతులు ఆందోళన చెందుతున్నారు.

శిథిలావస్థలో పాఠశాల భవనాలు

● భయాందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు ● పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

నవాబుపేట : మండల పరిధిలోని మాదిరెడ్డిపల్లి, ఎల్లకొండ, మైతాబ్‌ఖాన్‌గూడ, గొల్లగూడ గ్రామాల పాఠశాల భవనాలు పెచ్చులూడి శిథిలావస్థకు చేరుకున్నాయి. కురుస్తున్న వర్షాలకు భవనాల గోడ పెచ్చులు ఊడిపోతున్నాయి. మైతాబ్‌ఖాన్‌గూడ పాఠశాల గదులు పగుళ్లు ఏర్పడ్డాయి. అంతేకాకుండా తలుపులు పూర్తిగా విరిగిపోయాయి. తలుపులు విరిగిపోవడంతో జంతువులు, విషపురుగులు వాటిలో స్థావరాలు ఏర్పాటు చేసుకుంటున్నాయి. మరికొన్ని పాఠశాల ఆవరణలు అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. పాఠశాల ఆవరణల్లో మద్యం సీసాలు ఎక్కడికక్కడ పారవేసి ఉన్నాయి. ఈ పాఠశాలల్లో విద్యార్థులు భయంతోనే విద్యను అభ్యసిస్తున్నారు. గత పది సంవత్సరాల క్రితం గంగ్యాడ గ్రామంలోని పాఠశాల పెచ్చులూడి విద్యార్థులకు గాయాలైన సంఘటనలు కూడా ఉన్నాయి. అయినప్పటికి పాఠశాలలను అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడం విడ్డూరంగా ఉందని ఆయా గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి పాఠశాలలకు మరమ్మతులు, నూతన భవన నిర్మాణాలు చేపట్టాలని పలువురు గ్రామస్థులు కోరుతున్నారు.


తలుపులు విరిగి ఉన్న పాఠశాల గదులు


కూలడానికి సిద్ధంగా ఉన్న మాదిరెడ్డిపల్లి పాఠశాల

'రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం'


రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు

వికారాబాద్ అర్బన్ : మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ సేవలు చిరస్మనీయమని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాజీవ్‌గాంధీ 73వ జయంతిని పురస్కరించుకుని సాంకేత్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనాడు మనం అందరం వాడుతున్న ఫోన్ తదితర సాంకేతిక రంగాన్ని ప్రోత్సహించిన ఘనత రాజీవ్‌గాంధీకే దక్కుతుందన్నారు. ఆయన అడుగుజాడల్లో వారి కుటుంబం ముందుకు నడుస్తుందని అలాంటి పార్టీలో పనిచేయడం నిజంగా గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సుభాన్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్, మతీన్, కిషోర్, వెంకట్‌రెడ్డి, బందయ్య, విజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోమిన్‌పేటలో...

మోమిన్‌పేట : మండల కేంద్రంలో ఆదివారం దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, దేశం శాస్త్ర, సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందిందంటే రాజీవ్ పుణ్యమేనని గుర్తుచేశారు. వినూత్న పథకాలతో డైనమిక్ ప్రధానిగా రాజీవ్‌గాంధీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. స్థానిక సంస్థల బలోపేతానికి చట్ట సవరణలు చేసింది రాజీవ్‌గాంధీయేనని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోమిన్‌పేట ఉప సర్పంచ్ నర్సిములు, నాయకులు సుభాష్‌గౌడ్, వెంకట్, స్వామిదాస్, నర్సిములు, రాజుగౌడ్, లక్ష్మారెడ్డి, యువజన నాయకులు శోభన్‌బాబు, రాజులు పాల్గొన్నారు.


మోమిన్‌పేటలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



కురిసిన వర్షం..

తీరిన పశుగ్రాసం కొరత

వికారాబాద్ అర్బన్ : రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతుల ముఖంలో సంతోషం వెల్లి విరుస్తుంది. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వికారాబాద్ మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో కురుస్తున్న వర్షంతో పంటలకు, పాడి పంటలకు నీరు అందినట్లయింది. వర్షాలతో గుట్టల్లో, పొలం గట్ల వద్ద ఆకుపచ్చగా తయారు కావడంతో పశువులకు కావాల్సిన గ్రాసం లభ్యమవుతుంది. అదే విధంగా ఎండిపోతున్న పంటలకు ఈ చిరుజల్లులు ఊపిరి పోయడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వికారాబాద్ పట్టణంలో రెండు రోజులుగా ముసురు వర్షం కురుస్తూనే ఉంది.

మండలంలో తుంపర్లు..



నవాబుపేట : మండల పరిధిలోని ఎక్‌మామిడి, కేశవపల్లి, నాగిరెడ్డిపల్లి, తిమ్మారెడ్డిపల్లి, గేటువనంపల్లి తదితర గ్రామాల్లో ఉదయం నుంచి తుంపర్ల వర్షం కురిసింది. ఈ వర్షంతో పశువులు మేతకోసం ఇబ్బందులు పడ్డాయి. వ్యవసాయదారులు పనులు సైతం చేయకుండా ఇళ్లలోనే ఉండిపోయారు. వర్షం కురవడంతో పంట పొలాలు అదునుగా మారింది. పొలాల్లో ఎరువులు వేయడానికి అనువుగా ఉందని రైతులు పేర్కొంటున్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

టీయూటీఎఫ్ డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిరెడ్డి

వికారాబాద్ రూరల్ : 2004 సెప్టెంబర్ 1 తరువాత నియామకమైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీయూటీఎఫ్) రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సి.స్వామిరెడ్డి, డి.మల్లారెడ్డిలు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని వైష్ణవి పాఠశాలలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊరేళ్ల విఠల్, పి.సత్యనారాయణల ఆధ్వర్యంలో టీయూటీఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎంతో కాలంగా ఉపాధ్యాయులు పదోన్నతుల కోసం బదిలీల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఈ దసరా సెలవుల్లో ఖచ్చితంగా ప్రభుత్వం పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న సీపీఎస్ విధానాన్ని రద్దు డిమాండ్‌కు ఉప్పల్‌లో మహాధర్నా, నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు దేవ్యానాయక్, సభ్యులు సిద్దిరాజ్, ఎల్లయ్య, దేవయ్య, దీపక్, వీరయ్య, భాస్కర్, మహిపాల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

భవసార్ క్షత్రియ సమాజ్ విద్యార్థులకు సెమినార్



తాండూరు: తాండూరు భవసార్ క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సెమినార్ ఆన్ లర్నింగ్ స్కిల్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తాండూరు విజయవిద్యాలయ హైస్కూల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు. క్షత్రియ సమాజ్ ప్రతినిధులు లర్నింగ్ స్కిల్స్‌పై అవగాహన కల్పించారు.

మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీకి నివాళి



తాండూరులో నివాళులర్పిస్తున్న నేతలు

తాండూరు: తాండూరు రాజీవ్ గృహకల్ప వద్ద కాంగ్రెస్ నాయకులు రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ ఇరువర్గాలకు చెందిన నేతలు వేర్వేరుగా వచ్చి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సంపత్, ఎం.నరేష్, పట్లోళ్ల నర్సింహులు, శ్రీనివాస్‌చారి, హేమంత్‌కుమార్, సర్దార్‌ఖాన్, కోర్వార్ నగేష్, నవాజ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతల తోపులాట..

రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళులర్పించే కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ ఇరువర్గాల నేతలు, కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. పోటాపోటీగా నివాళులర్పించిన నాయకుల మధ్య మాటమాట పెరిగి ఒకరినొకరు నెట్టేసుకునే ప్రయత్నం చేశారు.

యాలాలలో..

యాలాల: మండల కేంద్రంలో ఆదివారం మాజీ ప్రధాని దివంగత నేత రాజీవ్‌గాంధీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు జిలాని, ప్రసాద్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

బషీరాబాద్‌లో..

బషీరాబాద్: మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ జయంతిని ఆదివారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఎం.నారాయణరావు ఇంటి వద్ద మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజవర్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి రాజరత్నం, ఎంపీటీసీ నరేష్‌చౌహాన్, షేక్ ఖాలెద్, వార్డుసభ్యులు రాము, ఎన్ఎస్‌యూఐ ప్రతినిధి అనిల్‌గౌడ్, యువకులు పాల్గొన్నారు.



పెద్దేముల్‌లో..



బషీరాబాద్‌లో..

పెద్దేముల్‌లో..

పెద్దేముల్: మండల కేంద్రంలో ఆదివారం రాజీవ్‌గాంధీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. న్యాయవాది అంబరయ్య, నాయకులు రియాజ్, రాములు తదితర నాయకులు రాజీవ్‌గాంధీకి నివాళులు అర్పించారు. పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.

రాయల్టీ తగ్గింపు హామీని మరిచిన సీఎం

● తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జీ ఎం.రమేష్

తాండూరు: గత ఎన్నికల ముందు నాపరాయిపై రాయల్టీ తగ్గించడంతోపాటు నష్టాల్లో ఉన్న నాపరాతి పరిశ్రమను ఆదుకుంటామని బహిరంగంగా ప్రకటించిన సీఎం కేసీఆర్, మంత్రి మహేందర్‌రెడ్డి అధికారంలోకి వచ్చి మూడేళ్లు దాటినా ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోయారని నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జీ ఎం.రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొన్ని రోజులుగా నాపరాయి వ్యాపారులు, గని యజమానులు, కార్మికులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ వారిని పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. ఈ ప్రాంతపు గనుల, అక్రమంగా లీజులు లేకుండా తవ్వకాలు జరుపుతున్నారని, పాలిషింగ్ యూనిట్లకు లైసెన్సులు లేవని దీంతో అనేక మంది కార్మికులు జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడుతున్నారని అన్నారు. గని యజమానులు లీజు కొరకు దరఖాస్తు చేసుకుని నాలుగేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు అనుమతులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని పేర్కొన్నారు. ఈవిషయంలో మంత్రి మహేందర్‌రెడ్డి చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఎక్మాయి గుట్టలోని కట్టింగ్ మిషన్లు, ట్రాక్టర్లు యంత్రాలను పోలీసుల ద్వారా సీజ్ చేయించి సామాన్య కార్మికుల జీవనోపాధికి అవరోధం కల్పిస్తున్నారని అన్నారు. తాండూరు ప్రాంత నాపరాయి వ్యాపారులు, కార్మికులపై ప్రేమఉంటే మంత్రి వెంటనే స్పందించాలని పేర్కొన్నారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడికి సన్మానం



సన్మానిస్తున్న పార్టీ నాయకులు

బషీరాబాద్: బషీరాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన రాజవర్దన్‌రెడ్డికి ఆదివారం ఆ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, శాలువాల కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా రాజవర్దన్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీని యువత సహాయ సహకారాలతో మరింత ముందుకు తీసుకుపోవడమే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రచార కార్యదర్శి రాజరత్నం, ఎంపీటీసీ నరేష్‌చౌహాన్, వార్డు సభ్యులు రాము, మైనారిటీ నాయకులు ఖాలెద్, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఏకాంబరీశ్వరుడి జాతర షురూ..

బషీరాబాద్: మండలంలోని నీళ్లపల్లి ఏకాంబర రామలింగేశ్వరుడి జాతర ఆదివారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు సర్పంచ్ ఉమాసుధాకర్ రెడ్డి నివాసం నుంచి స్వామివారి విగ్రహంతో పల్లకి సేవా, గంథం గ్రామస్తులు, భక్తుల ఆట పాటలు, భజనల మధ్య దేవస్థానానికి తీసుకెళ్లారు. రెండో రోజు సోమవారం ప్రధాన ముట్టమైన రథోత్సవం, జాతర జరుగనున్నాయి. సాయంత్రం 4 గంటలకు నిర్వహించే రథోత్సవం కార్యక్రమానికి తెలంగాణ ప్రాంతాలతోపాటు కర్ణాటక నుంచి కూడా వేలాదిగా భక్తులు తరలి వస్తారు. ఇక్కడ ఏడు గుండాలు(కోనేరు) ఉండడం విశేషం. ఈ గుండాల్లో స్నానాలచరిస్తే పాప పరిహారంతోపాటు కోరుకున్న కోరికలు నెరవేరుతాయని భక్తులు విశ్వాసం. రూరల్ సీఐ సైదిరెడ్డి నేతృత్వంలో బందోబస్తును చేపట్టారు. రథోత్సవ కార్యక్రమానికి సోమవారం మంత్రి మహేందర్‌రెడ్డి హాజరుకానున్నట్లు సర్పంచ్ ఉమాసుధాకర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ నర్సిరెడ్డి తెలిపారు.



బందోబస్తును పర్యవేక్షిస్తున్న ఎస్ఐ షర్ఫొద్దీన్

తైక్వాండో పరీక్షలు

తాండూరు: తాండూరు వైట్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం వికారాబాద్ జిల్లా నుంచి 250 మందికి తైక్వాండో కలర్ బెల్ట్, బ్లాక్ బెల్టు పరీక్షలను నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో ఉపాధ్యక్షుడు కె.పి.హన్మంతు, సహ కార్యదర్శి సుధీర్, కాంగ్రెస్ నేతలు ఎం.నరేష్, ప్రభాకర్‌గౌడ్, ఇర్ఫాన్, టీడీపీ నేతలు రాజుగౌడ్, యంగ్ లీడర్స్ అధ్యక్షుడు మురళి, టీఆర్ఎస్ నాయకులు ముస్తఫా పాల్గొన్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు బెల్టులు అందజేశారు.

‘వినాయక చవితి వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలి’

● డీఎస్పీ రాంచంద్రుడు



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ రాంచంద్రుడు

తాండూరు రూరల్: పట్టణంలో ఈనెల 25 నుంచి జరిగే గణేశ్‌నవరాత్రులను శాంతియుతంగా జరుపుకునేందుకు ఉత్సవకమిటీ, అధికారులు, నాయకులు పరస్పరం సహకరించుకోవాలని డీఎస్పీ రాంచంద్రుడు కోరారు. ఆదివారం పట్టణంలోని సాయిపూర్ తులసీగార్డెన్స్‌లో హిందూ ఉత్సవ కమిటీ ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఉత్సవాల ఏర్పాట్లలో ఎలక్ట్రికల్, రోడ్లు, భవనాలు, మున్సిపల్ అధికారులు, ఎక్సైజ్, వైద్య ఆరోగ్యశాఖల అధికారులు ఎప్పటిలాగే ఏర్పాట్లు చేసి సహకరించాలని కోరారు. వినాయకుల మంటపాల ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలని, వినాయకుల జాబితా తయారు చేసి ఈనెల 23లోపు అందించాలని కోరారు. వినాయకుల ఏర్పాట్ల వద్ద రాత్రి వేళల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సునీతాసంపత్ మాట్లాడుతూ మున్సిపల్ అధికారుల ద్వారా నిమజ్జనం రోజు పరిసరాల పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, వంటి వాటిపై దృష్టి సారించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రోడ్లు భవనాల శాఖ అధికారులు రోడ్ల మరమ్మతులు చేయాలన్నారు. కేపీ.రావు వినాయకులను గ్రామ సమీపంలోని వాగులో నిమజ్జనం చేస్తున్నందున కాలుష్యం ఏర్పడుతుందని, ఈ సారి ఇరిగేషన్ చెక్ డ్యాం వద్ద వినాయకులను నిమజ్జనం చేయాలని కోరారు. సీఐ ప్రతాపలింగం మాట్లాడుతూ ఉత్సవాల్లో మద్యం సేవించి ఇబ్బందులు కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు. పట్టణంలో మద్యం సేవించకుండా ఎక్సైజ్ అధికారులు కట్టడి చేయాలని కోరారు. హిందూ ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి నర్సింహులు, కౌన్సిలర్ మాట్లాడుతూ ఈ ఏడాది వినాయకులను కోకట్ నదిలో నిమజ్జనం చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆసీఫ్, కౌన్సిలర్లు శోభారాణి, పరిమళ, శ్రీవాస్, జుబేర్‌లాల, సుమిత్‌గౌడ్, ఎంఐఎం నాయకులు హాది, ముస్లిం వెల్ఫేర్ ప్రతినిధి హమీద్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్, నాయకులు పూజారి పాండు, కృష్ణ, సీపీఐ నాయకులు విజయలక్ష్మి పండిత్, రూరల్ సీఐ చింతల సైదిరెడ్డి, ఎక్సైజ్ ఎస్ఐ సహదేవ్, ఆర్అండ్‌బీ ఏఈ రాజారాం, డీటీ ధనుంజయ, ఫైర్ ఎస్ఐ గంగాధర్, హిందూ ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

యంగ్ లీడర్స్ ఆధ్వర్యంలో రక్త నమూనాల సేకరణ

తాండూరు రూరల్: యంగ్ లీడర్స్ ఆధ్వర్యంలో రక్తనమూనాలు సేకరిస్తున్నామని యంగ్ లీడర్స్ కో-ఆర్డినేటర్ మహేందర్ అన్నారు. ఆదివారం తాండూరు మండలం సంగెం కలాన్ గ్రామంలో యంగ్ లీడర్స్ ఆధ్వర్యంలో రక్తనమూనాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. అత్యవసర సమయంలో రక్తాన్ని యంగ్‌లీడర్స్ ద్వారా అందజేయడానికి గ్రామాల్లో రక్తనమూనాల సేకరణ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. అందులో భాగంగా సంగెంకలాన్‌లో చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ రక్త నమూనాలు ఇచ్చి బ్లడ్ గ్రూప్‌ను తెలుసుకోవాలని కోరారు. అత్యవసర సమయంలో గ్రూప్ తెలిసి ఉంటే రక్తం ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రత్నాకర్, బీజేపీ నాయకులు సంజీవరెడ్డి, శరప్ప, టెక్నీషియన్ నర్సింహులు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, యంగ్ లీడర్స్ పాల్గొన్నారు.



రక్తనమూనాల కార్డులను అందజేస్తున్న కో-ఆర్డినేటర్ మహేందర్

జోరుగా ప్లాస్టిక్ విక్రయాలు

- దుష్ప్రబావాలపై కానరాని చైతన్యం
- హెచ్చరికలతో సరిపెడుతున్న అధికారులు
- ఒక వ్యక్తి ఏడాదిలో నాలుగు కిలోల ప్లాస్టిక్ వాడుతున్నట్లు సర్వేలో వెల్లడి

చేవెళ్లరూరల్: పర్యావరణానికి ఆవరోధం కల్గిస్తున్న వాటిలో ప్లాస్టిక్ చాలా ప్రమాదకరమని, దానివినియోగాన్ని తగ్గించాలని చెప్పడమే కానీ ఆచరణలో ఎవరు కూడా చిత్తశుద్ధితో చూపడం లేదు. ఎవరైనా ప్లాస్టిక్‌ను విక్రయించినా, నిల్వ ఉంచిన రూ, 500 నుంచి రెండు వేల వరకు జరిమానా విధిస్తామని ఆయా గ్రామపంచాయితీ కార్యదర్శులు నోటిసులు జారీ చేయడంతో పాటు హెచ్చరికలు చేయడమే తప్ప ఎక్కడా అమలు చేయడంలేదని పలువురు విమర్శిస్తున్నారు.

వాడకం ఎంతో తెలుసా....!

ప్రతి మనిషి ఒక ఏడాదిలో నాలుగు కిలోల ప్లాస్టిక్ వాడుతున్నట్లు ఓ సర్వేలో వెల్లడైంది. ఇలా దేశ వ్యాప్తంగా 30 లక్షల టన్నుల ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, వాటర్ బాటీళ్లు, టీ కప్పులు ఉపయోగిస్తున్నారట, మన రాష్ట్రంలోనూ ప్లాస్టిక్ వాడకం 300 టన్నులకు మించి పోయిందట, నిత్యం గ్రామపంచాయితీ పారిశుధ్య కార్మికులు సేకరించే చెత్తలో 5 శాతనికి పైగా ప్లాస్టిక్ కవర్లే ఉంటున్నాయని ఆ సర్వే చెబుతోందని పలువురు పర్యవరాణావేత్తలు పేర్కొంటున్నారు.

ప్లాస్టిక్‌తో నష్టం ఇలా...

పర్యావరణ వినాశకనకారిగా చెప్పుకుటుంటున్న ప్లాస్టిక్‌తో చాలా నష్టాలే ఉన్నాయి. ప్లాస్టిక్ కవర్లు వర్షపు నీరు భూగర్భంలోకి చేరకుండా అడ్డుకుంటాయి. ప్లాస్టిక్ కప్పులతో వేడి పదార్థాలు తీసుకుంటే క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు. వీటిని తగలబెట్టడం వల్ల డైయాక్సిన్ వాయువు గాలిలోకి చేరి కూడా క్యాన్సర్ రావచ్చంటున్నారు. పశుగ్రాసం దొరక్క కొన్ని సందర్భాల్లో పశువులు ప్లాస్టిక్ కవర్లను తినడం మనం చూస్తుంటాం. ఇలా తింటున్న మూగజీవాలెన్నో ప్రాణాలు వదులుతున్నాయి. వాటి మాంసం తింటే ప్రజలు రోగాల బారిన పడటం ఖాయం, వీధుల్లో పడేసిన ప్లాస్టిక్ కవర్లు వర్షం నీటిలో కట్టుకుపోయి చెరువులు, కుంటల్లో చేరతాయి. అవి చేపలు, ఇతర జల చరాలు తింటే చనిపోతాయి, ప్లాస్టిక్ తయారీలో బీపీఏ అనే రసాయనం వాడతారు. ప్లాస్టిక్ బాక్స్‌లలోని ఆహరం తింటే ఆరోగ్యంపై అనేక దుష్ప్రబావాలు చూపుతాయి. చిన్నపిల్లలు ప్లాస్టిక్ వస్తువులను నోటిలో పెట్టుకుంటే ప్రమాదమని ప్లాస్టిక్ బాటీల్లో పోసిన వేడి పాలు తాగితే ప్రమాదకరమని వైద్యులు హెచ్చరిస్తున్నారు.





చేవెళ్లలో రోడ్డు పక్కన ప్లాస్టిక్ కవర్ల వ్యర్థాలు

నివారణకు మార్గం లేదా

- ప్లాస్టిక్ నిషేధంపై మొదట ప్రజల్లో బాగా చైతన్యం తీసుకురావాలి.
- వీలైనంత వరకు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధిస్తే మంచిది.
- తప్పని పరిస్థితుల్లో ప్లాస్టిక్ కవరు వాడాల్సి వస్తే 20 మైక్రాన్ల కన్నా ఎక్కువ మందం ఉండేవి ఉపయోగించాలి.
- ప్లాస్టిక్ బాటిళ్లను ఉపయోగించాల్సి వస్తే బీపీఏ ఫ్రీ, మైక్రోవేవ్ సేఫ్ అని రాసున్నవే వాడాలి.
- కవర్లు బహిరంగా ప్రదేశాల్లో పడేయటం మంచిది కాదు. వాటిని మూగజీవాలు తినే ప్రమాదం ఉంది.
- ప్లాస్టిక్‌తో కలిగే అనర్థాలను తోటివారికి తెలియజేయాలి
- నిషేధాన్ని ప్రతిఒక్కరూ తమ బాధ్యతగా బావిస్తే ప్లాస్టిక్‌ను తరిమికొట్టడం చాలా సులభం.
- ప్లాస్టిక్ వాడినా, అమ్మినా, నిల్వ ఉంచినా చర్యలు కఠినంగా ఉంటే కొంతమేర తగ్గించవచ్చు.

ప్లాస్టిక్ నిషేధంపై దృష్టి ..

చేవెళ్ల మండల పరిధిలోని గ్రామాల్లో ప్లాస్టిక్ నిషేధంపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. ఇప్పటికే చేవెళ్ల పట్టణ కేంద్రంలోని దుకాణాలకు పంచాయితీ కార్యదర్శితో ప్లాస్టిక్ కవర్లు వాడొద్దని నోటిసులు ప్రతి దుకాణంకు అందించాం. వ్యాపారులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ప్లాస్టిక్ అమ్మకాలు చేయకుండా చూస్తాం. తర్వాత కూడా ప్లాస్టిక్ వాడితే అప్పుడు జరిమానాలు విధిస్తాం.

- ఎంపీడీవో రత్నమ్మ, చేవెళ్ల

నేడు సూర్య గ్రహణం



శ్రావణ చివరి సోమవారం, గ్రహణం కలిసి రావడంతో అత్యంత విశిష్టత • మిట్టమధ్యాహ్నం 2 నిముషాల పాటు చీకటిమయం అంతరిక్షంలో ఆవిష్కృతం కానున్న అద్భుతం • సకల శక్తులు లింగరూపంలో కొలువై ఉండే రోజు ఇది లింగార్చన, మహా పాశుపత హోమం చేయడం పుణ్యదాయకం • మన దేశంలో కనిపించే అవకాశం లేదు

శ్రావణ మాసం, అందులోనూ ఆఖరి సోమవారం, ఇదే రోజున సూర్య గ్రహణం ఉండడం... ప్రస్తుతం ఎక్కడ చూసినా చర్చనీయాంశంగా మారింది. రేపు సూర్య గ్రహణం ఉండడంతో ఈ రోజున ఏం చేయాలి, ఎలాంటి నియమాలను పాటించాలి, ఏఏ పూజలు నిర్వహించాలనే విషయాల పై ప్రజల్లో సందిగ్ధత నెలకొంది. దీనిపై రకరకాల ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో రేపటి సూర్య గ్రహణం విశేషాలు, దాని వల్ల కలిగే ఫలితాలు, ఏఏ రాశుల వారికి ఎలాంటి ప్రభావం ఉంటుందనే అంశాలపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.


వికారాబాద్ (ఫీచర్స్)

మహా శివరాత్రి కంటే పవిత్రం సోమావతి అమావాస్య

శ్రావణ మాసంలో చివరి సోమవారం కావడం, అదే రోజున సూర్య గ్రహణం ఉండడం వల్ల ఈ రోజును సోమావతి అమావాస్యగా పరిగణిస్తారు. ఈ రోజుకు చాలా విశిష్టత ఉందని, మహాశివరాత్రి కంటే కూడా పవిత్రమైనదని పండితులు చెబుతున్నారు. ఈ రోజున సకల శక్తులు లింగరూపుడైన శివుడిలో కొలువై ఉంటాయట. ముక్కోటి దేవతలు, సప్త రుషులు, నవగ్రహాలు సైతం ఈ రోజున మహాశివుడిని ఆరాధించేందుకు ఎదురుచూస్తుంటారని శాస్త్ర గ్రంథాల్లో రాసి ఉందని పండితులు పేర్కొంటున్నారు. మహా శివపురాణంలోనూ దీని గురించిన ప్రస్తావన ఉందని వారు తెలిపారు. కాబట్టి ఈ రోజున భక్తులు లింగార్చన, మహాపాశుపత హోమం నిర్వహించడం అత్యంత శుభప్రదమని వారంటున్నారు. పూజల అనంతరం భక్తులు అక్షింతలను చేతితో పట్టుకొని నీటితో తడిపి... 'అనేనా మయాకృతేనా సమస్త పూజా ఫలం శ్రీ గణపతిదేవతార్పణమస్తు'...అంటూ స్వామివారి పాదాల వద్ద సమర్పించడం వల్ల భవిష్యత్తులో అంతా శుభం జరుగుతుందట. అంతే కాకుండా గతంలో చేసిన పాపాలు తొలగిపోయి అఖండ ఫలితం సిద్దిస్తుందట.

గ్రహణ పూజలకు విశేష ఫలితం

సాధారణంగానే గ్రహణం రోజున చేసే పూజా కార్యక్రమాలకు సాధారణ రోజులతో పోలిస్తే కోటి రెట్ల ఫలితం దక్కుతుందని పండితులు చెబుతున్నారు. ఈ రోజున నిర్వహించే పూజ సాఫల్యం అవుతుందట. అందుకే మంత్రోపదేశం ఇవ్వాలన్నా, తీసుకోవాలన్నా గ్రహణం రోజునే చేపడతారని వివరిస్తున్నారు. అందులోనూ సోమావతి అమావాస్య రోజున చేసే పూజలు మరింత ఫలాన్నిస్తాయని చెబుతున్నారు.



మన దేశంలో కనిపించే అవకాశం లేదు

సోమవారం నాటి సూర్య గ్రహణం మన దేశంలో కనిపించే అవకాశం లేదు. కేవలం ఉత్తర అమెరికా వాసులకు మాత్రమే ఈ గ్రహణాన్ని వీక్షించే అవకాశం దక్కనుంది. అయిప్పటికీ సూర్యుడికి గ్రహణ స్థితి కనిపిస్తుంది కాబట్టి పూజాధికాలు, లింగార్చన తదితర కార్యక్రమాలు అనుసరించవచ్చు. గ్రహణ సమయంలో మంత్ర ఉచ్చారణ, భగవంతుడి నామస్మరణ చేయడం మంచిదని చెబుతున్నారు. అయితే భోజనాలు మానుకోవాల్సిన అవసరం లేదని పండితులు సూచిస్తున్నారు. గ్రహణ ప్రభావం ప్రజలపై చాలా తక్కువగా ఉంటుందని, భౌగోళిక స్థితిపైనే ప్రభావం ఎక్కువగా ఉంటుందని నిపుణులు వివరిస్తున్నారు. అయితే దూరప్రయాణాలు, ఇతరత్రా పనుల నిర్వహణలో మాత్రం జాగ్రత్త వహించడం మంచిదని సూచిస్తున్నారు.

మిట్టమధ్యాహ్నం 2 నిముషాల పాటు చీకటి

సోమవారం అంతరిక్షంలో ఒక అద్భుత సన్నివేశం ఆవిష్కృతం కానుంది. సూర్య గ్రహణం కారణంగా మిట్టమధ్యాహ్నం వేళ 2 నిముషాల పాటు మొత్తం చీకటిమయం కానుంది. ఈ సుందర దృశ్యాన్ని కనులారా వీక్షించడానికి ప్రజలంతా ఉత్సాహంతో ఎదురుచూస్తున్నారు.

ఈ రాశుల వారు జాగ్రత్తగా ఉండాలి

సూర్య గ్రహణం రోజున కర్కాటకం, సింహం, ధనుస్సు, సింహ రాశుల వారు జాగ్రత్తగా ఉండాలి. ఈ రాశుల వారు బ్రాహ్మణులకు స్వయం పాకం చేసి పెట్టడం, భగవంతుడిని ఆరాధించడం, లింగార్చన చేయడం, చేతనైన దానాలు చేయడం వల్ల గ్రహణ దోషాలు తొలగుతాయి. అంతేకాకుండా పుణ్యం దక్కుతుంది. గర్భిణీలు గ్రహణ సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలి.

-రఘురామాచార్యులు, వికారాబాద్



సొంతింట్లోనూ.. పరాయే!



- చరమాంకపు జీవనగీతంలో చీదరింపులు
- పిల్లల ఆదరణకు నోచక తల్లడిల్లుతున్న తల్లిదండ్రులు
- వృద్ధుల సంక్షేమానికి అనేక చట్టాలు
- చట్టాలెన్ని ఉన్నా మానవత్వమే మార్గం

నేడు జాతీయ వృద్ధుల దినోత్సవం

వికారాబాద్ (ఫీచర్స్) : జీవన పయనంలో ఎన్ని బాధలు పడ్డారో, కుటుంబ పోషణకు ఎన్ని కష్టాలు పడ్డారో, కన్నబిడ్డల బాగు కోసం ఎన్నెన్ని ఎదురు దెబ్బలు తిన్నారో, నిద్ర లేని రాత్రులెన్ని గడిపారో, పిల్లల చదువులు, ఎదుగుదలకు ఎన్ని వ్యవ, ప్రయాసలకు ఓర్చుకున్నారో.. కనీ పెంచీ, ప్రేమను పంచి, విద్యాబుద్ధులు నేర్పించి, సమాజాన్ని చూపించి, రెక్కలొచ్చే దాకా సాకి, బిడ్డల హృదయం తల్లడిల్లితే తల్లి గుండె ఎంతగా విలపించిందో, తండ్రి మనసు ఎంతగా రోధించిందో.. అంతగా తమ సంతానాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్న వారు తీరా వయసు మీదపడ్డాక నిరాదరణకు గురవుతున్నారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రులను ఆదుకోవాల్సిన తనయులు వారిని భారంగా భావిస్తున్నారు. సొంతింట్లోనే వారిని పరాయి వారిని చేస్తున్నారు. ముదిమి వయసులో తల్లిదండ్రులకు అండదండగా నిలవాల్సిన తనయులే చేయిపట్టి వారిని గడప దాటించి భయటకు గెంటేస్తున్నారు. నేడు జాతీయ వృద్ధుల దినోత్సవం (సీనియర్ సిటిజన్స్ డే) సందర్భంగా ప్రస్తుత సమాజ పరిస్థితుల్లో వృద్ధులు పడుతున్న కష్టాలు, వారి సంక్షేమం కోసం అమల్లో ఉన్న చట్టాలు.. తదితర విశేషాలతో ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం....

నేటిసమాజంలో ఆదరణ కరువవుతున్న వృద్ధులు

జీవన పయనంలో ఎన్నో ఆటుపోట్లు, బాధలు, కష్టనష్టాలను తట్టుకొని, క్లిష్ట పరిస్థితులకు ఎదురీది కన్నబిడ్డల బాగోగులే జీవితంగా భావించిన తల్లిదండ్రులకు చరమాంకపు జీవితంలో ఆదరణ కరువైంది. కని, పెంచి, పెద్ద చేసి, ఎన్నో వ్యయ, ప్రయాసలకు ఓర్చి పెద్ద చదువులు చదివించి ఉన్నత స్థాయికి తెచ్చిన అమ్మా, నాన్నలకు వయసు మీద పడ్డాక కనీస మర్యాద కూడా లభించడం లేదు. తల్లిదండ్రులపై కనీస దయా, దాక్షిణ్యాలు లేకుండా ఇళ్ల నుంచి తరిమేస్తున్న ఘటనలు మనం ఇటీవలి కాలంలో చాలానే చూస్తున్నాం. కంటికి రెప్పలా కాపాడిన వారిని వారి పుత్రరత్నాలు నిలువ నీడ లేకుండా చేస్తున్నారు. ముదిమి వయసులో మమతానురాగాలతో తడిమి చూడాల్సిన తనయులు అవే చేతులతో వారిని చిత్రహింసలకు గురిచేస్తున్నారు. వృద్ధాప్యం దరిచేరగానే సొంతింట్లోనే వారిని పనివాళ్ల కన్నా హీనంగా చూస్తున్నారు.

తల్లడిల్లుతున్న తల్లిదండ్రులు

జీవిత చరమాంకంలో తమ పిల్లల ఆదరణ కరువై ఎంతో మంది వృద్ధులు తల్లడిల్లుతున్నారు. చివరి రోజుల్లో కన్న కొడుకుల ఆదరణ లభిస్తుందని ఆశిస్తున్న పండుటాకులు తమ వారే తమను పట్టించుకోకపోవడం చూసి అల్లాడిపోతున్నారు. శారీరకంగా ఏ రోగం లేకపోయినా మానసికంగా కుంగిపోతున్నారు. పున్నామ నరకం నుంచి తప్పిస్తారో లేదోగానీ, బతికి ఉండగానే అమ్మా, నాన్నలకు నరకాన్ని చూపెట్టకుండా ఉంటే చాలు.. అన్న పరిస్థితి నేటి సమాజంలో కొట్టొచ్చినట్లుగా కనబడుతోంది. కొద్దిసేపు వాళ్ల పక్కన కూర్చొని ప్రేమతో, ఆప్యాయతతో మాట్లాడితే చాలు వారి ఆనందానికి అవధులు ఉండవు. కానీ ప్రస్తుత సమాజ పరిస్థితుల్లో ఎక్కడో తప్ప ఈ దృశ్యాలు కనిపించడం లేదు. నేటి పిల్లలే రేపటి తల్లిదండ్రులన్న వాస్తవం చాలామంది గ్రహించడం లేదు.

వృద్ధుల కోసం అమలులో ఉన్న చట్టాలు

వృద్ధాప్యంలో తమ పిల్లల నుంచి నిలవునీడతో పాటు వైద్య, ఆరోగ్య సేవలు, కోరిన సౌకర్యాలు పొందడాన్ని ఓ హక్కుగా గుర్తిస్తూ ప్రభుత్వం అనేక చట్టాలు అమలులోకి తెచ్చింది. పిల్లలు వృద్ధాప్యంలో ఉన్న తమ తల్లిదండ్రుల బాగోగులు పట్టించుకోని తరుణంలో చట్టప్రకారం వారి నుంచి సంబంధిత సేవలు పొందేలా చట్టాలను రూపొందించింది. దహిందూ అడాప్షన్ అండ్ మెయింటెనెన్స్ చట్టం 1956, తల్లిదండ్రుల సంరక్షణ చట్టం సెక్షన్ 125 సీఆర్‌పీసీ ప్రకారం.. వృద్ధాప్యంలో ఉన్న ఉన్న తల్లిదండ్రులను పిల్లలు పట్టించుకోని తరుణంలో వారు కోర్టును ఆశ్రయించే అవకాశాన్ని ప్రభుత్వం అప్పట్లోనే కల్పించింది. ఈ చట్టం ప్రకారం వృద్ధులకు న్యాయం జరగాలంటే ఏళ్ల తరబడి వేచి చూడాల్సి రావడం, భారీగా డబ్బు ఖర్చు చేయాల్సి వస్తుండడంతో ఆచరణలో సఫలం కాలేకపోయింది. ఈ కారణంగా ప్రభుత్వం 2007లో తల్లిదండ్రులు, వృద్ధుల సంక్షేమం, సంరక్షణ చట్టాన్ని(సీనియర్ సిటిజన్ యాక్ట్) అమలులోకి తెచ్చింది. 1956లో అమలులోకి వచ్చిన చట్టానికి పూర్తి భిన్నంగా ఎలాంటి ఖర్చు లేకుండా, కేవలం రోజుల వ్యవధిలోనే వృద్ధులకు న్యాయం జరిగేలా ఈ చట్టాన్ని రూపొందించారు. దీని ప్రకారం తల్లిదండ్రులు లేదా వృద్ధులు తాము కోరుకున్న విధంగా అవసరమైన సౌకర్యాలు, సేవలను పిల్లలు తప్పనిసరిగా కల్పించాల్సి ఉంటుంది. అవసరమైన ఆరోగ్య సేవలను అందించాల్సి ఉంటుంది. వారికి ప్రాణరక్షణ కల్పించడంతోపాటు ఆస్తులను కూడా పరిరక్షించాల్సి ఉంటుంది. ఈ చట్టం ప్రకారం సంతానం లేని వారు కూడా వృద్ధాప్యంలో తమకు తగిన సాయం అందించాలంటూ ప్రభుత్వాన్ని కోరే వెసులుబాటు కల్పించారు. వృద్ధాప్యంలో నిరాదరణకు గురవుతున్నవారికి ఈ చట్టం ఎంతో ఉపయోగకరంగా ఉన్నప్పటికీ సరైన అవగాహన లేకపోవడం వల్ల చాలామంది దీనిని వినియోగించుకోలేకపోతున్నారు.

చట్టాలెన్ని ఉన్నా మానవత్వమే మార్గం

ఎన్ని చట్టాలు అమలులో ఉన్నా కూడా పిల్లలు తమ తల్లిదండ్రుల పట్ల ప్రేమానురాగాలు కలిగి మానవత్వంతో వ్యవహరిస్తేనే వృద్ధాప్యంలో వారి జీవన స్థితిగతులు మెరుగుపడతాయనేది సుస్పష్టం. ప్రభుత్వం అమలుచేస్తున్న చట్టాల ప్రకారం. పిల్లలు తమ తల్లిదండ్రుల బాగోగులను పట్టించుకోని పక్షంలో చట్టం వారిని శిక్షిస్తుంది. అయితే సమాజంలో తల్లిదండ్రులను పట్టించుకోని పిల్లలు చాలా మంది ఉంటారు కానీ పిల్లలను శిక్షించాలని కోరుకునే తల్లిదండ్రులు మాత్రం ఎక్కడా ఉండరనేది కాదనలేని సత్యం. ఈ కారణంగా ఎన్ని చట్టాలున్నా తమ పిల్లలకు శిక్ష వేయాలంటూ వాటిని ఆశ్రయించే తల్లిదండ్రులు చాలా తక్కువగా ఉంటారనేది ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. చాలా సంఘటనల్లో ఈ అంశం రుజువైంది కూడా. దీనినిబట్టి పిల్లలపై తల్లిదండ్రులకు ఎంత మమకారం ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

నీలి విప్లవానికి

వరుణ గండం

- చెరువులకు దూరమైన చేపలు..
- వర్షాల్లేక నిండని చెరువులు
- నీరున్న చెరువుల్లో వదలని చేపలు
- శేరిగూడలో నిరుపయోగంగా చేపపిల్లల ఉత్పత్తి కేంద్రం
- పట్టించుకోని మత్స్యశాఖ అధికారులు

ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్ :

నీలి విప్లవానికి 'వరుణ' గండం పట్టుకుంది. వర్షాలు లేక, చెరువులు నిండక చేపపిల్లలను వదిలే కార్యక్రమం నిలిచిపోయింది. ఈ ఏడాది మత్స్యశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 1314 చెరువులు, కుంటల్లో కోటి 40 లక్షల చేప పిల్లలను వదలాలని లక్ష్యంగా పెట్టుకోగా.. నేటికీ ఒక్క చెరువులో కూడా చేప పిల్లలను వదలలేని దుస్థితి నెలకొంది. అదును దాటి పోతుండటంతో మత్స్యకారుల్లో తీవ్ర నిరాశ అలుముకుంటున్నది. చేపల పెంపకంపై ఆధారపడి బతుకుతున్న మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. నీలి విప్లవం పేరిట గత ఏడాది నుంచి వంద శాతం సబ్సిడీపై చేపపిల్లలను అందజేస్తుంది. ఈ పథకం వల్ల మత్స్యకారలకు జీవనోపాధితో పాటు చేపల ఉత్పత్తి పెరిగి, ప్రజలకు పౌష్టికాహారం అందించాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఈ క్రమంలో గతేడాది వర్షాకాలం ప్రారంభంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురిసినా ఏర్పాట్లలో జాప్యం వల్ల చెరువుల్లో చేపప్లిలను వదిలే కార్యక్రమాన్ని ఆలస్యంగా ప్రారంభించారు. గత ఏడాది 16 లక్షల చేప పిల్లలను చెరువులో వదిలారు. చెరువుల్లో నీరు తగ్గే సమయానికి చేపలు ఆశించిన స్థాయిలో నీరు పెరగలేవు. దీంతో మత్స్యకారులకు గిట్టుబాటు లభించలేదు. ఈ సారి ముందుగానే వర్షాలు మురిపించాయి. ఈ సంవత్సరం చెరువుల్లోకి పుష్కలంగా నీరు చేరితే అన్ని చెరువుల్లోకి చేప విత్తనాలు వేయాలని నిర్ణయించింది. కోటి నలభై లక్షల చేపపిల్లలను పంపిణీ చేసేందుకు లక్ష్యంగా పెట్టుకుంది. మార్కెట్లో ఉన్న డిమాండ్ మేరకు బొచ్చ, రవు, బంగారు తీగ, మెరగ నాలుగు రకాల చేపపిల్లలను ఎంపిక చేసింది. ప్రస్తుతం కడ్తాల, కేశంపేట, షాద్‌నగర్ చెరువులోకి నీరు చేరింది. ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో ఇంకా నీరు చేరలేదు. కానీ.. హయత్‌నగర్‌పరిధిలోని హనాజ్‌పూర్, శంషాబాద్ మండల పరిధిలోని పాల్మాకుల చెరువులోకి నీరు చేరింది. అలాగే షాబాద్ మండలం పహిల్వాన్ చెరువులో నీరు పుష్కలంగా చేరింది. నీరు చేరిన చెరువుల్లో కూడా ఇంకా చేప విత్తనాలు వదల్లేరు. ఈ సారి 34 నుంచి 40 ఎంఎం సైజు గల చేప విత్తనాలను మత్స్యకారులకు పంపిణీ చేయాలని నిర్ణయించారు. రంగారెడ్డి జిల్లాలో సుమారుగా 1314 చెరువులు, కుంటలు ఉండగా ఒక రిజర్వాయరు, 1200 చిన్న చెరువులు ఉండగా అందులో 114 చెరువులు మత్స్యశాఖ ఆధీనంలో ఉన్నాయి. మిగతా చెరువులన్నీ పంచాయతీరాజ్ శాఖ ఆధీనంలో ఉన్నాయి. ఈ చెరువులన్నీ వర్షాలపై ఆధారపడి ఉన్నాయి. అదే విధంగా జిల్లాలో 72 ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సంఘాలు ఉండగా అవన్నీ మత్స్యశాఖ ఆధీనంలోని పనిచేస్తున్నాయి. చెరువులను నామినల్ కౌలుపై మత్స్య సంఘాలకు ప్రతి సంవత్సరం చేపల పెంపకం కోసం ఇస్తున్నారు. అలాగే 7 మహిళా పారిశ్రామిక సహకార సంఘాలు ఉన్నాయి. వాటిలో 350 మంది సభ్యత్వం పొంది ఉన్నారు. ఇందులో 5 మత్స్య మిత్ర గ్రూపులు కూడా ఉన్నాయి. ఈ సంఘాలు చేపలు అమ్ముకుంటున్నాయి. ఈసారి మత్స్యకారులపై ప్రకృతి కన్నెర్ర చేసింది. వర్షాకాలం ప్రారంభం రెండు నెలలు అవుతన్నా...నేటికి చెరువుల్లోకి నీరు రాలేదు. దీంతో ఆందోళన చెందుతున్నారు. వరుణుడు ముఖం చాటేయడంతో చెరువుల్లోకి ఆశించిన మేరకు నీరు చేరలేదు. ప్రస్తుతం మత్స్యకారులు వరుణిడి కరుణ కోసం ఎదురుచూస్తున్నారు.

నిరుపయోగంగా చేపపిల్లల ఉత్పత్తి కేంద్రం..

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం, శేరిగూడ గ్రామాల మధ్య చేపపిల్లల పెంపకం కోసం ఏర్పాటు చేసిన విత్తన ఉత్పత్తి కేంద్రం గత మూడేళ్లుగా నిరుపయోగంగా దర్శనమిస్తుంది. 45 లక్షల చేపపిల్లలను ఉత్పత్తి చేసే సామర్థ్యం గల దీనిని వినియోగంలోకి తీసుకురావటం లేరు. మత్స్యశాఖ అధికారులు జిల్లాలోని చెరువుల్లో వదడానికి కావాల్సిన చేప పిల్లలను ఇతర జిల్లాల నుంచి తెప్పిస్తున్నారు. మూడెకరాల్లో తొమ్మిది సిమెంట్ నర్సరరీలు, 14 మట్టి నర్సరీలున్నాయి. నీటి అవసరాల కోసం ప్రత్యేకంగా బోరు వేసినా ఆ బోరు ప్రస్తుతం మరమ్మత్తులకు నోచుకోవటం లేదు. గతంలో బంగారు తీగ సీడ్‌ను ఇక్కడే ఉత్పత్తి చేసేవారు. బొచ్చె, రోహు, మిరిగాల సీడ్‌ను తీసుకు వచ్చి పెంచేవారు. ఇక్కడ పెంచిన చేప పిల్లలను ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం మత్స్య కారుల సొసైటీలకు, కార్మికులకు విక్రయించేవారు. మూడేళ్లుగా ఉత్పత్తి కేంద్రం పనితీరు అస్తవ్యస్తంగా మారింది. అధికారులు పట్టించుకక పోవటంతో కేంద్ర నిరుపయోగంగా మారింది.

తస్మాత్ జాగ్రత్త

బంగారం దొరికింది..! కొంటారా..?

షాద్‌నగర్ వ్యాపారులకు ఫోన్‌కాల్స్

షాద్‌నగర్ : తవ్వకాల్లో దొరికిన బంగారం కొంటారా...? అంటూ షాద్‌నగర్ వ్యాపారులకు ఫోన్‌కాల్స్ వస్తున్నాయి. సగం ధరకే నాణ్యమైన బంగారం ఆశచూపి బురిడీ కొట్టించాలని ఓ అగంతకుడు ప్రయత్నాలు చేస్తున్నాడు. నాలుగేళ్ల క్రితం వచ్చిన ఫోన్‌కాల్స్ తిరిగి పునరావృతమవుతున్నాయి. షాద్‌నగర్ పట్టణంలోని ఓ ప్రముఖ వ్యాపారికి గతంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి ఫోన్‌కాల్ చేశాడు. మాది కర్ణాటక రాష్ట్రం హుబ్లీ ప్రాంతం.. ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి ప్లాట్లు ఇచ్చింది. నా పక్క ప్లాటులోని వృద్ధులు పునాదులు తీస్తుంటే బంగారం దొరికింది. డబ్బు తీసుకుని హుబ్లీ రైల్వే స్టేషన్‌కు వస్తే సగం ధరకే ఇస్తామని చెప్పాడు. మాయమాటలతో తనను మోసం చేయడానికే ఫోన్ చేశాడని గ్రహించిన సదరు వ్యాపారి అతన్ని మందలించి ఫోన్ కట్‌చేశాడు. అదే వ్యాపారికి ఆదివారం మధ్యాహ్నం కూడా (8722063763) ఫోన్‌కాల్ వచ్చింది. అన్నా నన్ను గుర్తు పట్టారా..? నెల రోజుల క్రితం వచ్చి మిమ్ముల్ని కలిసిపోయాను. హుబ్లీ ప్రాంతంలోని ఓ పురాతన దేవాలయం వద్ద తవ్వకాలు జరుపుతుంటే బంగారం దొరికింది. స్వచ్ఛమైన బంగారం.. డబ్బు తీసుకుని హుబ్లీ రైల్వే స్టేషన్‌కు వస్తే సగం ధరకే ఇస్తాం.. అంటూ సంభాషణను పొడిగించగా... ఇంతకీ నీవెవరు.. నా ఫోన్ నెంబరు ఎవరిచ్చారు.. నేను బంగారం కొంటానని ఎవరు చెప్పారు.. మళ్లీ ఫోన్‌చేస్తే పోలీసులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించడంతో ఫోన్ కట్‌చేశాడు. ఫోన్ నెంబర్‌ను ట్రూకాలర్‌లో పరిశీలిస్తే ఎస్ఆర్ షాలోమ్, కర్ణాటక అని వస్తున్నది. వ్యాపారుల ఫోన్ నెంబర్లను చేజిక్కించుకుని, మాయమాటలతో బురిడి కొట్టించాలని ప్రయత్నిస్తున్న అగంతకుడి మాయలోపడి అమాయకులు, అత్యాశపరులు మోసపోవద్దని సదరు వ్యాపారులు ఆంధ్రజ్యోతికి సమాచారం ఇచ్చారు.

జంబ్లింగ్ వర్డ్స్

1. WLKA ▸ ....
2. NGKI ▸ ....
3. DMBU ▸ ....
4. MEUT ▸ ....

జంతర్‌మంతర్

1. ద్భుఅతం ▸ ....
2. తణంక్ష ▸ ....
3. త్తిడిఒ ▸ ....
4. సంవికా ▸ ....

చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ వేలులో లేను
యతిలో ఉన్నా కానీ గతిలో లేను
సందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మనం ఉన్నతంగా ఎదగడానికీ, నష్టపోవడానికీ కారణం మన ఆలోచనలే.

రోబోల రికార్డ్ బ్రేక్ డ్యాన్స్

రోబో స్టెప్పు వేస్తే.. అదిరి పోతుంది కదూ! మరి ఒకేసారి వెయ్యికి పైగా రోబోలు కదం తొక్కితే.. డ్యాన్సులు చేసి అదరగొడితే అద్భుతం కదా! ఒకే సైజులోని రోబోలన్నీ కాలంలో ఒకే రీతిలో డ్యాన్స్ చేసి 'గిన్నిస్ పుటల్లో' స్థానం పొందాయి.

సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి పరిచిన 1069 రోబోలు విభిన్నంగా డ్యాన్స్ చేసి చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రపంచ రికార్డును సాధించి గిన్నిస్ పుటలకెక్కాయి. డబ్ల్యు.ఎల్ ఇంటిలెజెంట్ టెక్నాలజీ కంపెనీ లిమిటెడ్ వీటిని రూపొందించింది. 'వన్ గ్రూప్ కంట్రోల్ సిస్టమ్' ప్రోగ్రామ్ ఆధారంగా ఇవి ఏకకాలంలో డ్యాన్స్ చేశాయి. చిందులతో కదం తొక్కిన ఆ రోబోల పేరు 'దోబీ'. చైనాలో గతంలో జరిగిన బీర్ ఫెస్టివల్ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో 1007 రోబోలు బ్రేక్ డ్యాన్స్ చేసి గిన్నిస్ రికార్డు సృష్టించాయి. ఆ రికార్డును 'దోబీ' రోబోలు ప్రస్తుతం బద్దలుకొట్టాయి. ఈ దోబీ రోబోల ఎత్తు - 47.3 సెంటీమీటర్లు. ఇవి పాటలు పాడటంతో పాటు, ఫుట్‌బాల్ కూడా ఆడతాయి. కుంగ్‌ఫూ కూడా చేయడం విశేషం. వీటి డ్యాన్సింగ్ వీడియోను యూట్యూబ్‌లో గంట వ్యవధిలోనే లక్షల మంది చూశారు.

మీకు తెలుసా?

షాంఘై ఎక్స్‌పో పార్క్‌లో గత సంవత్సరం జరిగిన 'ఫ్రాన్స్ నేషనల్ పెవిలియన్ డే'లో సందర్శకులను అలరించేందుకు నిర్వాహకులు 20 రోబోలతో డ్యాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాదు వాటితో సాకర్ కూడా ఆడించారు.





'రోబో' స్టెప్పుల రికార్డు

ప్రభుదేవా డ్యాన్స్ మెరుపులు, చిరంజీవి స్టెప్పులు అందరికీ తెలుసు. మరి చిందులేసే రోబోలు తెలుసా? చైనా కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా 540 రోబోలు ఒకే వేదికపై డ్యాన్సులు చేసి అలరించాయి. అంతేకాదు ప్రపంచంలోనే అత్యధిక మంది వీక్షించిన టీవీ ప్రోగ్రామ్‌గా అది రికార్డులకెక్కింది. రోబోలు చిందేస్తుంటే 26 డ్రోన్లు ఆ నృత్యాన్ని వీడియో తీశాయి. చైనా సెంట్రల్ టెలివిజన్(సీసీటీవీ) ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేయగా 70 కోట్ల మంది వీక్షించటం విశేషం. ప్రపంచంలోనే అత్యధిక ప్రజలు చూసిన కార్యక్రమంగా రోబో డ్యాన్స్ నిలిచింది. సాహిత్యాన్ని, సంగీతాన్ని అనుసరించి కొరియోగ్రాఫర్లు డ్యాన్స్ కంపోజ్ చేస్తారు. అదే విధంగా రోబోలు సంగీతానికనుగుణంగా నృత్యం చేసేలా వీటిని రూపొందించారు. 'ప్రతి రోబోలో 16 స్టీరింగ్ ఇంజిన్లు ఉన్నాయి. మానవుడి తల, కాళ్లు, చేతులు ఏ విధంగా అయితే కదుపుతారో అదే విధంగా రోబోలు కదలడానికి వీలుగా ఈ స్టీరింగ్ ఇంజిన్స్ ఉపయోగపడతాయి.

రోబోట్ డ్యాన్స్

రోబోలను ఇమిటేట్ చేస్తూ చేసే డ్యాన్సే 'రోబోట్ డ్యాన్స్'. మైఖేల్ జాక్సన్‌తో ఈ డ్యాన్స్ బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. 'డ్యాన్సింగ్ మెషిన్' పాటలో - మైఖేల్, తన సోదరులతో కలిసి 'రోబోట్ డ్యాన్స్' చేశారు. 'బిల్లి జీన్' అనే పాటలో కూడా 'రోబోట్ డ్యాన్స్' చేసి అలరించాడు.


మెల్‌బోర్న్ యూనివర్సిటీలో 'రోబోగాల్స్' అనే బృందం, 318 మంది 'రోబోట్ డ్యాన్స్' చేసి వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం పొందారు.

ఔనా!



వాసన పసిగట్టే శక్తి శునకాల కన్నా, చీమలకే ఎక్కువ.

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులద్దండి



నవ్వుల్ నవ్వుల్

అప్పారావు : ఏరా! వెళ్లినప్పుడు నాలుగు గంటల్లో విజయవాడ వెళ్లావు కదా! వచ్చేటప్పుడు ఎనిమిది గంటలు పట్టిందేం?

సుబ్బారావు : కారు తయారు చేసిన వెధవ ఎవడో గానీ, ముందుకు వెళ్లడానికి నాలుగు గేర్లు ఇచ్చాడు. వెనక్కి రావడానికి రెండు గేర్లు మాత్రమే ఇచ్చాడు రా!

అప్పారావు : !!!!!!!!!

టంగ్ ట్విస్టర్స్

1. Upper roller lower roller Upper roller lower roller. ..
2. Swan swam over the sea,
   Swim, swan, swim!
   Swan swam back again
   Well swum, swan!
3. I saw a saw that could out saw any other saw I ever saw.

చుక్కలు కలపండి



మీకు తెలుసా?



ప్రపంచంలో రెండు శాతం మందికి మాత్రమే ఆకుపచ్చ రంగు కళ్లు ఉంటాయి.

జవాబులు

చెప్పగలరా? : పాయసం
జంతర్‌మంతర్ : 1. అద్భుతం 2. తక్షణం 3. ఒత్తిడి 4. వికాసం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. WALK 2. KING 3. DUMB 4. MUTE

ఈనెల 24న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య

70 ఎంఎం ఏ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

- PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
- PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
- PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
- PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
- PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
- INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
- INOX ఎం.పి మాల్ - కాచిగూడ
- బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
- లియోనియో - శామీర్‌పేట్
- Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
- Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
- Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
- TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
- Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
- మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
- ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
- లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
- ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
- ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
- ASIAN రాధిక ఎ/సి - కాప్రా
- ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
- MULTIPLEX BVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
- ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
- ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
- GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
- SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
- ఎస్2 సినిమాస్ - వరంగల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయవంతమైన 2వ వారం



సంధ్య

35 ఎంఎం -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

- SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00
- SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
- SVC సంగీత - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
- కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

- PRASADS 11.00,2.00,7.45,10.45
- PVR INORBIT MALL మాదాపూర్ - 1.40,10.40
- PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.50,4.10
- PVR CENTRAL MALL పంజాగుట్ట ఎ/సి - 1.45,10.30
- PVR FROUM MALL 11.05,4.20,7.30,10.45
- INOX GVK ఎ/సి - 1.35,4.25,10.15
- INOX కాచిగూడ ఎ/సి - 4.30,10.30
- BIG Cinemas AMEERPET అమీర్‌పేట్ - 4.20,10.20
- BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20PM
- Cinépolis KUKATPALLY ఎ/సి - కూకట్‌పల్లి 2.15,7.40
- Cinépolis CCPL - MALKAJGIRI ఎ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40
- Cinépolis ATTAPUR అత్తాపూర్ 10.20,4.20,7.15
- ASIAN GPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.50,4.30,10.20
- ASIAN ATTAPUR 10.50,4.30,7.30
- ASIAN RADHIKA కాప్రా - 10.50,4.25,10.20
- ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,7.40,10.30
- Cine Planet 10.35,4.25,7.10
- MIRAJ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40
- T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00
- MULTIPLEX BVK L.B.NAGAR 11.00,2.00,10.20
- ASIAN హన్మకొండ - 10.40,4.30,10.25
- GEETHA ASIAN నిజామాబాద్ - 1.40,4.30,7.40
- SVC ఎ/సి - కరీంనగర్ 4.30,10.25
- S2 - వరంగల్ 12.10,3.15,6.25,9.40

- శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30
- సినీటౌన్ - మియాపూర్ 11.15,6.15 PM
- శివ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15 PM
- షా - హెచ్ఎంటి చింతల్ 2.15,9.15 PM
- రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
- మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
- SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
- భుజంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
- ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
- శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
- విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

- గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
- SVసినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
- స్వప్న 70 - కాటేదాన్ 11.15,6.00,9.00
- వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
- సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45
- శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
- కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
- వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
- లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15
- వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

విజయవంతమైన 2వ వారం



సంధ్య 70 ఎంఎం ఏ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 1.45,8.15
PVR మాదాపూర్ - 11.05,2.10,7.45
PVR బంజారాహిల్స్ - 10.25,4.25
PVR పంజాగుట్ట - 12.00,4.10
PVR FORUM MALL 10.35,1.15,7.25,10.15
INOX బంజారాహిల్స్ - 4.25,10.25
INOX కాచిగూడ - 4.30,10.30
BIG Cinemas AMEERPET అమీర్‌పేట్ - 10.20,5.00
BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 2.20,7.50
Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి ఎ/సి - 1.55,7.30
Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి - 11.10,5.00,10.55
Cinépolis ATTAPUR అత్తాపూర్ ఎ/సి - 1.55,7.30
ASIAN MULTIPLEX KUKATPALLY కూకట్‌పల్లి - 1.40,7.40
ASIAN CINEMAS ATTAPUR అత్తాపూర్ ఎ/సి - 1.40,7.20
ASIAN RADHIKA MOVIEPLEX కాప్రా ఎ/సి - 4.40,10.40
ASIAN CINE SQUARE UPPAL ఉప్పల్ - 10.50,4.30,10.30
Cine Planet కోంపల్లి - 1.25,4.15,10.15
MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.45,5.15
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
BVK MULTIPLEX L.B.NAGAR ఎ/సి - 2.00,4.40,7.30
ASIAN CINEMAS హన్మకొండ - 1.40,7.40
GEETHA ASIAN నిజామాబాద్ - 1.30,10.20
SVC కరీంనగర్ - 6.15,9.15
S2 వరంగల్ - 12.40,3.45,9.20

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 2.00,4.50,7.40
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 2.15,9.45
గంగ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
షెహన్ షా 70 ఎ/సి - హెచ్‌ఎంటి చింతల్ 2.30,9.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
జ్యోతి ఎ/సి - ఐడిఏ బొల్లారం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ కళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

తెలుగు ప్రేక్షకుల్ని ఫిదా చేస్తున్న BLOCKBUSTER



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.30,5.00,8.15
PVR - మాదాపూర్ 1.00,7.25
PVR - బంజారాహిల్స్ 4.00PM
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30
BIG Cinemas AMEERPET ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM
Cinépolis KUKATPALLY ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM
Cinépolis CCPL - MALKAJGIRI - మల్కాజ్‌గిరి 4.40PM
Cinépolis ATTAPUR - అత్తాపూర్ 7.35PM
TIVOLI SECUNDERABAD 11.00,10.00PM
Cine Planet - కొంపల్లి 1.50,7.40PM
MIRAJ మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM
ASIAN CINE SQUARE - ఉప్పల్ 1.45,7.45
T ఇసిఐఎల్ - 2.15,9.15
INOX - బంజారాహిల్స్ 2.25,7.25
INOX ఎంపి - కాచిగూడ 4.20PM
ASIAN MULTIPLEX - కూకట్‌పల్లి 7.30PM
ASIAN - అత్తాపూర్ 1.30PM
ASIAN RADHIKA - కాప్రా 1.40,7.30
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
BVK MULTIPLEX L.B.NAGAR - ఎల్‌బినగర్ 2.00,7.30
Cinetown - మియాపూర్ 2.30PM
ASIAN - హన్మకొండ - 4.50PM
GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
S2 ఎస్2 సినిమాస్ - 2.05,7.35

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి- మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ - కరీంనగర్ | SVC దేవి - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామా - మణుగూరు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్

మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
లక్ష్మీ ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు

మంత్రి లక్ష్మారెడ్డి


మంత్రిని సన్మానిస్తున్న శ్రీనివాస్‌యాదవ్

ఆమనగల్లు : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.లక్ష్మారెడ్డి అన్నారు. పండుగలను ప్రజలు శాంతి యుతంగా, సోదరభావంతో జరుపుకోవాలని ఆయన సూచించారు. తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ పంచాయతీ రామాసిపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన బోనాల వేడుకలో మంత్రి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్‌తో కలిసి మైసమ్మ దేవాలయంలో మంత్రి పూజలు నిర్వహించారు. గ్రామస్థులకు బోనాల శుభాకాంక్షలు తెలిపారు. తలకొండపల్లి మాజీ ఎంపిపి సి.ఎల్.శ్రీనివాస్ యాదవ్, వెల్జాల్ సర్పంచ్ సి.ఎల్.సంగీత మంత్రి లక్ష్మారెడ్డిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. నాయకులు పాండు, సుదాబాల్‌రెడ్డి, గోపాల్ రెడ్డి, గిరినాయక్, శంకర్‌నాయక్, భాస్కర్, దస్తగిరి, రాజు, యాదయ్య, శ్రీరామ్, పరందాములు, బుచ్చమ్మ, మహేశ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా రామాసిపల్లిలో మైసమ్మ బోనాలు అంబరాన్నంటాయి. భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకున్నారు.

మల్కాజ్‌గిరి, అల్వాల్ జోనల్‌స్థాయి క్రీడాపోటీలు ప్రారంభం

● క్రీడలు నిర్వహించు స్థలం : సెయింట్ అల్‌ఫోన్సెస్ హైస్కూల్
● సమయం : ఉ.9 గంటలకు ● 23న వాలీబాల్, ఖోఖో, 24న కబడ్డీ పోటీలు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : మేడ్చల్ జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మల్కాజ్‌గిరి, అల్వాల్ జోనల్ స్థాయి పాఠశాలల టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ నిర్వహిస్తున్నారు. ఈనెల 23న అల్వాల్, సూర్యనగర్ కాలనీలోని సెయింట్ అల్‌ఫోన్సెస్ హైస్కూల్లో ఉదయం 9 గంటలకు ప్రారంభం కానున్నట్లు జోనల్ స్థాయి పాఠశాల ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రభాకర్ తెలిపారు. ఈ పోటీల్లో మల్కాజ్‌గిరి, అల్వాల్‌కు చెందిన ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలకు చెందిన (అండర్ 14) 6, 7, 8 తరగతులు, (అండర్ 17) 9,10 వ తరగతి చదువుతున్న బాలబాలికలను పాల్గొనాల్సి ఉంటుందన్నారు. 23వ తేదీనా వాలీబాల్, ఖోఖో పోటీలు, 24న కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు, ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థులు తప్పనిసరిగా తమ పాఠశాలలో చదువుతున్నట్లు బోనఫైడ్‌పై ఫోటో అతికించి ఆ పాఠశాల హెచ్‌ఎం సంతకం, పాఠశాల ముద్ర ఉండాలని తెలిపారు. క్రీడలకు వచ్చే విద్యార్థులు ఆధార్‌కార్డు జిరాక్స్ వెంట తీసుకొని రావాలని సూచించారు. వివరాలకోసం 9948263609 సంప్రదించాలని కోరారు.

లగోరి చాంపియన్ తెలంగాణ

- క్రీడల ద్వారా దేశ ప్రతిష్టను పెంపొందించేందుకు ప్రధాని మోదీ కృషి
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు కరణం ప్రహ్లాదరావు

అనంతగిరి : లగోరి క్రీడను గ్రామీణ ప్రాంతాల్లోకి తీసుకువెళ్లి విస్తృతంగా అవగాహన కల్పించాలని వికారాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు కరణం ప్రహ్లాదరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి శేరి నర్సింగ్‌రావు అన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బ్లాక్ గ్రౌండ్‌లో రెండు రోజులుగా జరుగుతున్న లగోరి జాతీయ జూనియర్ క్రీడలు ఆదివారం ముగిసాయి. ఈ సందర్భంగా ముగింపు సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు చాంపియన్ ట్రోఫీలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, వేల సంవత్సరాల కిందటనే లగోరి ఆట ఉన్నట్లు చరిత్ర చెపుతుందని, శ్రీ కృష్ణుడు లగోరి ఆటను ఆడినట్లు మహాభారతంలో ఉందన్నారు. దేశంలో క్రీడలను ప్రోత్సహిస్తూ అంతర్జాతీయంగా ఈ దేశ ప్రతిష్టను పెంచేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని అన్నారు. ఆటల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమిలో సైతం ఆనందం ఉంటుందని చెప్పారు. ప్రతి క్రీడాకారుడు ఆటను ఆస్వాదించాలన్నారు. ఓటమి అనేది గెలుపునకు తొలిమెట్టు అని, ఆడుకుంటూ పోతే గెలుపు అదే వరిస్తుందని చెప్పారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో జాతీయ స్థాయి క్రీడలు నిర్వహిస్తున్నా ప్రభుత్వం తరపున ఎలాంటి సహకారం లభించకపోవడం శోచనీయమని అన్నారు. క్రీడలను ప్రోత్సహించడం అందరి బాధ్యత అని వారు గుర్తుచేశారు. రెండు రోజుల పాటు వర్షంలో క్రీడలు నిర్వహించాల్సి వచ్చిందన్నారు. జిల్లా కేంద్రంలో ఒక మినీ స్టేడియం ఉండక పోవడం పాలకుల చేతగానితనానికి నిదర్శనమని వారు విమర్శించారు. మరుగున పడ్డ భారతీయ సంప్రదాయ క్రీడ అయిన లగోరిని వెలుగులోకి తీసుకు వచ్చి ఈ ఆటను అంతర్జాతీయ స్థాయికి తీసుకు వెళ్లినందుకు జాతీయ లగోరి ఫెడరేషన్‌ను వారు అభినందించారు. అంతకు ముందు లగోరి ఫెడరేషన్ తెలంగాణ కార్యదర్శి నవీన్ మాట్లాడారు.


తమిళనాడు బాలిక జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న మాజీ మంత్రి


ఫైనల్‌లో తలపడుతున్న తెలంగాణ, మహారాష్ట్ర జట్లు

చాంపియన్ షిప్ సాధించిన తెలంగాణ, తమిళనాడు జట్లు

ఆదివారం జరిగిన లగోరి ఫైనల్స్‌లో బాలుర విభాగంలో మహారాష్ట్ర, తెలంగాణ జట్లు తలపడగా, మహారాష్ట్ర జట్టుపైన తెలంగాణ జట్టు విజయం సాధించింది. అదే బాలికల విభాగంలో తమిళనాడు, హర్యాన జట్లు తలపడగా, తమిళనాడు జట్టు హర్యాన జట్టుపై గెలుపొందింది. బాలుర విభాగంలో తెలంగాణ జట్టు, బాలికల విభాగంలో తమిళనాడు జట్లు చాంపియన్‌షిప్ సాధించాయి. బాలుర విభాగంలో మూడవ స్థానంలో తమిళనాడు, బాలికల విభాగంలో మూడవ స్థానంలో పాండిచ్చేరి జట్లు నిలిచాయి. విజేతలకు ట్రోఫీలు, మెడల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివరాజ్, టీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు కృష్ణయ్య, నాయకులు విజయభాస్కర్‌రెడ్డి, కేపీ రాజు, వివేకానందరెడ్డి, ఎంపీ డీవో సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

వంటింట.. ఉల్లిమంట

● కన్నీళ్లు పెట్టిస్తున్న ఉల్లి ● ఆకాశాన్నంటిన ధర ● గరిష్ఠంగా కిలో రూ. 40

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్ : వంటింట్లో ఉల్లి మంట భగ్గుమంటుంది. కోయక ముందే కన్నీళ్లను తెప్పిస్తోంది. ఉల్లి ధర మండుతుండటంతో కొనాలంటే సామన్యులకు జంకుతున్నారు. మార్కెట్‌కు వెళ్లిన మహిళలు కిలో ఉల్లి కొనాలంటే ఆలో చిస్తున్నారు. కిలో కొనే వారు నేడు అరకిలోతో సరి పెడుతున్నారు. పెరిగిన ఉల్లిధరతో సామాన్యుల జేబులు ఖాళీ అవుతున్నాయి. గత నెల క్రితం 15 రూపాయలున్న ఉల్లి ధర నేడు రూ. 35కు చేరింది. క్వాలిటీ రంకం 40 రూపాయల వరకు అమ్ముతున్నారు. ప్రతి ఇంట్లో ఉల్లి లేకుండా ఏ వంటా కుదరదు. కూరల్లో ఉల్లికి అత్యంత ప్రాధాన్యం. అటువంటి ఉల్లి ధర వింటుంటే సామాన్యుడు ఉల్కి పడుతున్నాడు. రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో నిరుపేదలు ఏం కొనాలో.. ఏం తినాల్లో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం పెరుగుతున్న ధరలను నియంత్రించలేక పోతుందని సామాన్యులు పేర్కొంటున్నారు. ఆకాశానికి నిచ్చన వేసిన ఉల్లి ధరతో నేడు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. గత వారం రోజుల క్రితం కిలో రూ. 15 ఉన్న ఉల్లి నేడు రూ. 35 నుంచి 40 కు చేరుకుంది. నాసిరకం ఉల్లిగడ్డ కూడా రిటైల్‌గా రూ. 20 నుంచి 25 పలుకుతోంది. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ ఉల్లికి ప్రసిద్ధి. ఈ మార్కెట్‌కు వికారాబాద్ జిల్లా పరిధిలోని ఎన్కతల, సంగారెడ్డి జిల్లా గొల్లపల్లి, జూలకంటి నుంచి ఇక్కడికి ఉల్లిని తరలిస్తున్నారు. నెల రోజుల క్రితం హోల్‌సేల్‌గా క్వింటాల్‌కు రూ. 600 నుంచి గరిష్ఠంగా 900 పలికిన ఉల్లి జూలై 20 తర్వాత అమాంతం పెరిగింది. ప్రస్తుతం శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో క్వింటాల్ ఉల్లిగడ్డ రూ. 2,300 నుంచి 2,500 (హోల్‌సెల్) పలుకుతోంది. ఇక్కడ నుంచి వ్యాపారస్తులు తీసుకెళ్లి రిటైల్‌గా కిలో 35నుంచి 40 వరకు అమ్ముతున్నారు. ప్రస్తుతం ఉల్లి నిల్వలు లేక పోవటంతో ధర పెరిగిపోయినట్లు తెలుస్తోంది. అలాగే హైదరాబాద్‌లోని మలక్‌పేట మార్కెట్ నుంచి జిల్లాకు ఉల్లి సరఫరా అవుతుంది. ప్రస్తుతం నగరానికి మహారాష్ట్ర, కర్నూల్ నుంచి ఉల్లిని దిగుమతి చేసుకుంటున్నారు. అక్కడ ఉల్లి పంటలు దెబ్బతినటంతో.. దిగుబడి తగ్గిందని వ్యాపారస్తులు పేర్కొంటున్నారు. ఉల్లి ధరను నియంత్రించాలని, ఉల్లి ధర మరింతగా పెరిగితే.. ఆహార భద్రత కార్డుపై సబ్సిడీపై ఉల్లిని పంపిణీ చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.



పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలి

● టీసీపీఎస్ఈఏ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ

శంషాబాద్ : నూతన పింఛన్ విధానం రద్దుకోసం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ కంట్రీబ్యూటరీ పింఛన్ స్కీం ఎంప్లాయ్ అసోసియేషన్(టీసీపీఎస్ఈఏ) ఆధ్వర్యంలో ఆదివారం శంషాబాద్ ర్యాలీ నిర్వహించి సమరశంఖారావం మహసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసిషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి. కృష్ణకుమార్ మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1వ తేదీ తరువాత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సర్వీసుల్లో చేరిన ఉద్యోగులందరిని నూతన పింఛన్ పథకం(ఎన్‌పీఎస్) కంట్రీబ్యూషన్ పెన్షన్ పథకం (సీపీఎస్) పరిధిలోకి తీసుకు వచ్చింది. సెప్టెంబర్ 1 సర్వీసులో చేరిన ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ పెన్షన్ రూల్స్ 1980 మరియు జీపీఎఫ్ రూల్స్ 1935 వర్తించవన్నారు. ఈ పన్షన్ రూల్స్‌ను పూర్తిగా రద్దుచేసి సీపీఎస్ కోసం జీవో 653, 54, 55లను తీసుకురావడం జరిగిందన్నారు. ఈ జీవోలను రద్దు చేయాలని ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఉద్యమ బాట పట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో లక్ష ఇరవై వేలమంది ఉద్యోగులు సీపీఎస్ విధానం వల్ల ఎలాంటి ఆర్థిక భద్రత సంక్షేమం లేక భరోసాలేని బతుకులయ్యాయన్నారు. మన రాజ్యాంగంలో 1931 ఆర్థికల్ ప్రకారం ఒక సంస్థలో పనిచేసే ఉద్యోగులకు ఉద్యోగ విరమణ తరువాత ఇవ్వాల్సిందేనని పింఛన్‌ప్రభుత్వం ఇచ్చే భిక్ష కాదు అది ఉద్యోగుల హక్కు అని గుర్తు చేశారు. ఉద్యోగుల ప్రాథమిక హక్కుతో ప్రభుత్వం ఆటలు ఆడుకోద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగమూర్తి, బుచ్చన్న, రంగారడ్డి అలి, ప్రధాన కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగ సంఘాల ఆందోళనకు యువజన కాంగ్రెస్ నాయకుడు కార్తీక్‌రెడ్డి సంఘీభావం తెలిపారు.



శంషాబాద్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగ సంఘాలు

కంట్రీబ్యూటరీ పింఛన్ పథకం రద్దు చేయాలి

● టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాణిక్‌రెడ్డి


వాల్‌ఫోస్టర్ విడుదల చేస్తున్న టీఎస్‌యుటీఎఫ్ నాయకులు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్ : కంట్రీబ్యూటరీ పింఛన్ పథకాన్ని రద్దు చేయాలని టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాణిక్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం టీఎస్‌యుటీఎఫ్ భవన్‌లో రంగారెడ్డి జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సీపీఎస్ విద్రోహ దినంగా సెప్టెంబర్ 1న ప్రకటిస్తూ వాల్‌ఫోస్టర్‌ను విడుదల చేశారు. జిల్లా అధ్యక్షుడు ఎం. ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల విద్రోహకారి సీపీఎస్ మహమ్మారిని పారద్రోలినప్పుడే ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రశాంతత జీవన భద్రత లభిస్తుందని అందుకోసం సెప్టెంబర్ 1న రాష్ట్రంలోని జిల్లా కలెక్టరేట్ల ముందు నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో లక్ష ఇరవై వేల మంది ఉపాధ్యాయ, ఉద్యోగ కుటుంబాల భద్రతను ఆగమ్యగోచరం చేస్తూ ఆందోళనకు గురి చేస్తున్న 'కంట్రీబ్యూటరీ పెన్షన్ పథకాన్ని' రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో చనిపోయిన, రిటైర్ అయిన ఉపాధ్యాయులు, ఉద్యోగుల కుటుంబాలు గ్రాట్యూటీ లేక పీఎఫ్ లేక కుటుంబ పింఛన్ అందక ఆర్థిక ఇబ్బందులతో గౌరవప్రదమైన జీవితాన్ని కోల్పోతున్నారని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు వెంకటప్ప, జిల్లా కార్యదర్శులు యం. విజయలక్ష్మీ, రాములయ్య, కల్పన, అర్జున్‌రెడ్డి, నాగేంద్రం, అనిల్ కుమార్, శివారెడ్డి, గోపాల్, నిరంజన్, దామోదర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి నాయిని నర్సింహారెడ్డి

రేపు బుద్వేల్‌కు సీఎం రాక

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్ : ఈనెల 22న రాజేంద్రనగర్ పరిధిలోని బుద్వేల్ గ్రామానికి సీఎం కేసీఆర్ రానున్నారు. అక్కడ రెడ్డిహాస్టల్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేయనున్నారు. దీని కోసం పకడ్బందీ ఏర్పాటు చేయాలని హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డితో పాటు రాష్ట్ర రవాణశాఖ మంత్రి డాక్టర్ మహేందర్‌రెడ్డి అధికారు లను ఆదేశించారు. సీఎం శంకుస్థాపన చేయనున్న రెడ్డి హాస్టల్‌కు సంబంధించిన స్థలాన్ని వారితో పాటు ఎంపీలు జితేందర్‌రెడ్డి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాశ్‌గౌడ్, తీగల కృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం. రఘునందన్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడారు. ఈనెల 22న రెడ్డి హాస్టల్ నిర్మాణానికి సీఎం కేసీ ఆర్ శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. హాస్టల్ నిర్మాణం కోసం రూ. 10 కోట్లు, పదెకరాల భూమిని సీఎం కేటాయించినట్లు తెలిపారు. మంత్రి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ రెడ్డి హాస్టల్ నిర్మాణం కోసం రంగారెడ్డి జిల్లాలో స్థలం కేటాయించడం సంతోషకరమని పేర్కొన్నారు. రెడ్డిలతో పాటు ఇతర కులాల అభ్యున్నతికి రెడ్డి హాస్టల్ ఉపయోగపడుతుందన్నారు.